www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 02 శనివారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 318

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- సెప్టెంబర్ 9న పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు
- జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఎన్నిక అనివార్యం
- లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ఓటింగ్
- నామినేషన్లకు 21 వరకు గడువు

2



ఆపరేషన్ శివ్‌శక్తి

100 రోజుల్లో 12 మంది మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్ట్‌లు హతం

- పహల్గాం దాడి తర్వాత భద్రతా దళాల గట్టి చర్యలు
- 100 రోజుల్లో 12 మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లు హతం
- ఆరుగురు హతమైనవారు పాకిస్తాన్ ముష్కరులు

2

రష్యాతో భారత్ చమురు బంధం

మాకు చికాకు తెప్పించే అంశం : అమెరికా విదేశాంగ మంత్రి

- చౌక చమురుతో రష్యాకే లాభం
- వ్యూహాత్మక మైత్రిలో అసహనం
- ఆంక్షలలోనూ భారత్ కొనుగోళ్లు
- ఫాక్స్ రేడియోలో రూబియో వ్యాఖ్య

2

అనిల్ అంబానీకి షాక్!

- లుక్ అవుట్ నోటీస్ జారీ చేసిన ఈడీ
- 2017-19 మధ్యలో రిలయన్స్ కంపెనీ యస్ బ్యాంకు నుంచి 3 వేల కోట్ల రుణం
- అనిల్ దారి మళ్లించినట్లు ఆరోపణలు

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి శుక్రవారం లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు. ఒకవేళ వారు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తే.. ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, ఇతర మార్గాల దగ్గర వారిని

రాజ్ నాథ్.. నడ్డానా?

నూతన ఉపరాష్ట్రపతి మోదీ ఛాయిస్ ఎవరికి..?

- ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- ధన్‌కర్ రాజీనామాతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యం
- సెప్టెంబర్ 9న పోలింగ్ ఉండే అవకాశాలు
- ప్రధాని మోదీ పరిశీలనలో ఇద్దరి పేర్లు
- చర్చల్లో హరివంశ్, రాజ్‌నాథ్, నడ్డా పేర్లు
- రాజకీయ వ్యూహాత్మకతతో ఎంపికకు మోదీ తుది నిర్ణయం
- ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా రహస్య ఓటింగ్
- వైసీపీ మద్దతు ఎవరికి? జగన్ వైఖరిపై ఉత్కంఠం
- కేసులు, అరెస్టుల వేళలో వైసీపీ ఎన్డీఏకు మద్దతు ఇస్తుందా?
- ఎన్డీఏకు ఇప్పటికే మెజార్టీ, ఇతర పార్టీల మద్దతు ప్రయత్నం

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది. ధన్‌కర్ రాజీనామాతో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యంగా మారింది. ఉభయ సభల్లో ఎంపీలకు ఓటు హక్కు ఉంటుంది. కొత్త ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రధాని మోదీ ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇక, ఈ ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికి ఇవ్వబోతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. కొత్త ఉపరాష్ట్రపతిగా నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల అయింది. ఈ నెల 7వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 21వ తేదీ నామినేషన్లకు చివరి రోజు. 22న నామినేషన్ల పరిశీలన, 25వరకు నామినేషన్ల ఉప సంహరణకు తుది గడువుగా ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఇక, ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. ఇక.. ఈ ఎన్నిక కోసం ప్రధాని మోదీ ఇద్దరి పేర్లను పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజ్యసభ వైస్ ఛైర్మన్ హరివంశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బీహార్ కే అవకాశం ఇస్తారని అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ లేదా నడ్డా లో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశం ఉందని బీజేపీ ముఖ్య నేతల సమాచారం. ప్రధాని ఛాయిస్ రాజకీయంగా ఏ నిర్ణయమైన వ్యూహాత్మకంగా తీసుకునే ప్రధాని మోదీ తదుపరి రాష్ట్రపతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని ప్రస్తుత ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. కాగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం.. పార్లమెంటు ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. ఈ ఓటింగ్ రహస్య బ్యాలెట్ విధానంలో జరుగుతుంది. ఏపీలో

చైనా..బంగ్లా భాయ్.. భాయ్

బంగ్లాదేశ్‌కు యూనస్ పాలనతో పెను ముప్పు; గేట్‌స్టోన్

- యూనస్ పాలనలో విఫల రాజ్యంగా బంగ్లాదేశ్
- ఉగ్రవాదులకు అడ్డాగా మారుతోందని అమెరికా సంస్థ హెచ్చరిక
- అదుపు తప్పుతున్న ఆర్థిక వ్యవస్థ, ఆకాశాన్నంటుతున్న ధరలు
- భారత్‌ను దూరం చేసుకుని చైనా, పాక్‌లతో స్నేహం
- మైనారిటీలపై ఆగని దాడులు, ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలు

2

బంగ్లాదేశ్-నవభూమి ప్రతినిధి

బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్ర వైఫల్యాల బాటలో పయనిస్తోందని, దేశం ఉగ్రవాదులకు సురక్షిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని అమెరికాకు చెందిన ప్రముఖ మేధోమథన సంస్థ 'గేట్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్' సంచలన నివేదిక వెల్లడించింది. యూనస్ పాలనలో బంగ్లాదేశ్ ఒక లౌకిక ప్రజాస్వామ్యం నుంచి మతతత్వ రాజ్యంగా రూపాంతరం చెందుతోందని శుక్రవారం విడుదల చేసిన నివేదికలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2024 ఆగస్టులో షేక్ హసీనాను గద్దె దింపిన తర్వాత యూనస్ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి దేశం రాజకీయ గందరగోళం, ఆర్థిక సంక్షోభం, సామాజిక విచ్ఛిన్నంలోకి జారుకుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఛాందసవాద ఇస్లామిక్ శక్తుల ప్రాబల్యం పెరిగిపోయిందని, హిజ్బ్ ఉత్-తహ్రీర్ వంటి సంస్థలు ఖలీఫత్ పాలన కోసం బహిరంగంగా ర్యాలీలు చేస్తుంటే, హెఫాజత్-ఎ-ఇస్లాం బంగ్లాదేశ్ వంటి సంస్థలు మహిళల హక్కులకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నాయని వివరించింది. జమాత్-చార్ మోనై నాయకుడు ముఫ్తీ సయ్యద్ మహమ్మద్ ఫైజుల్ కరీం, ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ల తరహాలో ఇస్లామిక్ షరియా చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నారని, దీనిపై యూనస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం వారి బలహీనతకు లేదా పరోక్ష అంగీకారానికి నిదర్శనమని నివేదిక ఆరోపించింది. మైనారి టీలైన హిందువులు, ఇతర వర్గాలను రక్షించడంలో యూనస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నివేదిక తీవ్రంగా విమర్శించింది. 2024లో చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లో చక్మా వర్గానికి చెందిన సుమారు 100 ఇళ్లు, దుకాణాలను తగులబెట్టినా, బంగ్లాదేశ్ సైన్యం కనీసం జోక్యం చేసుకోలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త అయిన యూనస్ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని నివేదిక ఎత్తిచూపింది. 2024 సెప్టెంబర్‌లో 9.92 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, ప్రస్తుతం 10.87 శాతానికి చేరిందని, ఆహార ద్రవ్యోల్బణం ఏకంగా 14 శాతానికి పెరిగిందని తెలిపింది.

నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివేదిక వివరించింది. అంతర్జాతీయ సంబంధాల విషయంలోనూ యూనస్ ప్రభుత్వం తప్పుడు విధానాలు అనుసరిస్తోందని నివేదిక పేర్కొంది. అత్యంత ముఖ్యమైన పొరుగు దేశం, ఆర్థిక భాగస్వామి అయిన భారత్‌ను దూరం చేసుకుంటోందని, దేశంలోని వరదల వంటి సమస్యలకు కూడా భారత్‌నే నిందిస్తూ యూనస్

వైటిపీఎస్ నుంచి జనవరిలో 4000 మెగావాట్ల విద్యుత్‌ఉత్పత్తి

- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని స్టేజ్ -1లోని 800 మెగావాట్ల విద్యుత్ యూనిట్-1ను జాతికి అంకితం చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క
- రూ.970 కోట్లతో వైటీపీఎస్ 55 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు భట్టి శంకుస్థాపన
- ఆగస్టు15లోపు భూమి, ఇళ్లు కోల్పోయిన అందరికీ ఉద్యోగాలు
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, లక్ష్మణ్ కుమార్ హాజరు

2

మిర్యాలగూడ నవభూమి ప్రతినిధి (ఆగస్టు 1:)

ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్ల నిర్మాణం పూర్తిచేసి జనవరి 2026 నుండి ఐదు యూనిట్లలో పూర్తిస్థాయిలో 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ చా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.

జాతీయ ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి'

- 71వ జాతీయ అవార్డులు ప్రకటించిన కేంద్రం
- జాతీయ ఉత్తమ చిత్రంగా '12 ఫెయిల్'
- ఉత్తమ నటుడిగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మాసే
- ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ
- బలగం సినిమాలో ఊరు-పల్లెటూరు పాటకు అవార్డ్

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

కేంద్ర ప్రభుత్వం 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రకటించింది. '12 ఫెయిల్' సినిమా జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. జాతీయ ఉత్తమనటుడు అవార్డును షారుఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మాసే (12%ష్ట% ఫెయిల్) పంచుకున్నారు. ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) పురస్కారానికి ఎంపికయ్యారు.

ఇక, నందమూరి బాలకృష్ణ-అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'భగవంత్ కేసరి' చిత్రం తెలుగులో ఉత్తమ చిత్రంగా నిలిచింది. జాతీయ ఉత్తమ కన్నడ చిత్రంగా 'కండీలు', జాతీయ ఉత్తమ తమిళ చిత్రంగా 'పార్కింగ్' ఎంపికయ్యాయి.

జాతీయ ఉత్తమ హిందీ చిత్రం 'కథల్' ఎంపికైంది. ఇక, జాతీయ ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ సినిమా కేటగిరీలో 'హనుమాన్' అవార్డుకు ఎంపికైంది.

జాతీయ ఉత్తమ సినీ గీతంగా తెలుగు పాట ఎంపికవడం విశేషం. బలగం సినిమాలోని 'ఉరు-పల్లెటూరు' అంటూ సాగే పాటకు జాతీయ పురస్కారం దక్కింది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. జాతీయ ఉత్తమ సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ మేనల్లుడు జీవీ ప్రకాశ్ కుమార్ (వాత్తి) అవార్డుకు ఎంపికయ్యారు.

జాతీయ ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ గా సాయి రాజేశ్ ఎంపికయ్యారు. సూపర్ హిట్టయిన 'బేబీ' చిత్రానికి గాను ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు.

అంతేకాదు, 'బేబీ' చిత్రానికి గాను పీవీఎన్ఎస్ రోహిత్ జాతీయ ఉత్తమ నేపథ్య గాయకుడిగా అవార్డుకు ఎంపికయ్యారు.

4న తెలంగాణలో రాజకీయ భూకంపం?

- 4న రాష్ట్ర కేబినెట్‌కు నివేదిక సమర్పించనున్న కమిషన్
- అదేరోజు సమావేశం కానున్న మంత్రి వర్గం
- మంత్రి వర్గంలో ఏం నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ
- బాస్‌పై చర్యలుంటాయని ఊహాగానాలు

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణలో భూకంపం రానుందా అంటే అవుననే అంటున్నారు నిపుణులు. కానీ ఇది ప్రకృతి వైపరిత్యాల కారణంగా సంభవించే భూకంపం కాదు. రాజకీయ భూకంపం. అవును.. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తున్నాయి. బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓటమి కారణాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చెప్పవచ్చు. అయితే దీనిపై విచారణకు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాగా ఈ కమిషన్ తుది నివేదిక ఆగస్టు 1 న సీఎం రేవంత్ కు చేరింది. ఆగస్టు 4న నివేదిక సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్‌కు సమర్పించనుంది కమిషన్. అదే రోజు కేబినెట్ కమిటీ సమావేశం కానుంది. కాళేశ్వరం రిపోర్టుపై చర్చించనుంది. దీంతో ఆగస్టు 4న ఏం జరుగుతుందోనని రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాదు.. కూనంనేని సంచలన వ్యాఖ్యలు

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అక్రమాలు, నిర్మాణ లోపాలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ను ఏర్పాటు చేసింది. అయితే తాజాగా కమిషన్ తన నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను జూలై 31న రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి పినాకి చంద్ర ఘోష్.. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఆగస్టు 1న ఈ నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందించారు. ఈ కమిటీ ఆగస్టు 4న నివేదిక సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు వివరించనుంది. మొత్తం 650 పేజీలు, మూడు వాల్యుమ్ లుగా ఉన్న ఈ నివేదికలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, డిజైన్.. తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదికను పొందుపరిచారు. ఆగస్టు 4న కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించనున్నట్లు సమాచారం అందుతోంది.

దైవసాక్షిగా ఇదీ జరిగిందీ - కాళేశ్వరం విచారణలో హరీష్ కీలక సమాచారం..!!

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలంలోని కన్నేపల్లి గ్రామం వద్ద గోదావరి నదిపై నిర్మించారు. దీని ఆయకట్టు 45 లక్షల ఎకరాలు. ఈ ప్రాజెక్ట్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత- చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను రీ- డిజైనింగ్ చేశారు. సుమారు 235 టీఎంసీల నీటిని ఎత్తి పోయడ ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. అయితే,

ఏపీలో అమల్లోకి మరో ఎన్నికల హామీ

- 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- మగ్గం చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు
- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల ఖర్చు

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా పథకాలు.. హామీల అమలు పైన ఏపీ ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభం కాగా.. ఈ నెలలో అన్నదాత సుఖీభవ తో పాటుగా 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమయంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరో ఉచిత పథకం అమల్లోకి తీసుకొచ్చింది. చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ రోజు నుంచే మగ్గం చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం భర్చు చేయనుంది. కాగా, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై కొనసాగుతున్న విచారణ..

హైదరాబాద్-నవభూమి: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారిస్తున్నారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధిస్తున్నారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు సమాచారం.

కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక.. సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పణ

హైదరాబాద్-నవభూమి: కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) అధికారులు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదికను అధికారులు అందజేశారు.

ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. నీటిపారుదల శాఖ సెక్రటరీ, న్యాయ శాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని నియమించింది. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈనెల 4వ తేదీన రాష్ట్ర కేబినెట్‌కు పీసీ ఘోష్ కమిషన్ సమర్పించనుంది.

రూ.1 కే 30 రోజుల వ్యాలిడిటీ ఫ్రీడమ్ ప్లాన్..!

హైదరాబాద్-నవభూమి: భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవ నెలలో అదిరిపోయే ఆఫర్ తో ముందుకొచ్చింది. కేవలం ఒకే ఒక్క రూపాయి ఖర్చుతో నెలరోజుల పాటు, ప్రతిరోజు 2 జీబీ హై స్పీడ్ డేటా ప్లాన్ తీసుకొచ్చింది. ఆగస్టు 15 సందర్భంగా ఆజాదీ కా ప్లాన్ పేరిట ఈ ఆఫర్ ను పరిచయం చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ఎక్స్' వేదికగా ఈ ప్లాన్ ప్రకటించింది బీఎస్ఎన్ఎల్. ఈ ప్లాన్‌లో ఏ నెట్వర్క్‌కు అయినా అపరిమిత వాయిస్ కాలింగ్ తో పాటు ప్రతిరోజు 100 ఎస్ఎంఎస్ లు కేవలం ఒక్క రూపాయి ఖర్చుతో లభిస్తాయి. ఈ ఆఫర్ ఆగస్టు 1 అంటే నేటి(శుక్రవారం) నుంచి ఈ నెలాఖరు (31వ తేదీ) వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ తో పాటు సదరు కంపెనీ కొత్త సిమ్ కార్డు కూడా అందిస్తుంది. ఈ ఆఫర్ కేవలం కొత్తగా సిమ్ కొనుగోలు చేసే వారికి మాత్రమే వర్తిస్తుంది. పాత వినియోగదారులకు మాత్రం ఈ ప్లాన్ అందుబాటులో లేదు. ఇటీవలి కాలంలో ఇతర నెట్ వర్క్ సంస్థలు టెలికం ధరలను భారీగా పెంచిన సంగతి తెలిసిందే, అయితే, బీఎస్ఎన్ఎల్ మాత్రం రీఛార్జ్ ప్లాన్స్ ధరలను పెంచలేదు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది ప్రైవేట్ దిగ్గజ కంపెనీలకి చెందిన యూజర్లు కూడా బిఎస్ఎన్ఎల్ కు వచ్చి చేరారు. దీంతో దిగ్గజ టెలికాం సంస్థ అయిన జియో భారీగా సబ్ స్క్రిప్షన్ పోగొట్టుకుంది. ఎయిర్ టెల్ కూడా చాలా మంది వినియోగదారుల్ని కోల్పోయింది. ఇక, ఇప్పుడు బ్రహ్మాండమైన ఆఫర్ తో బీఎస్ఎన్ఎల్ ముందుకు రావడం.. రిలయెన్స్ జియో, ఎయిర్ టెల్ లకు మరింత ఇబ్బందికర వాతావరణాన్ని కల్పించింది.

మెరుపు దాడులు.. భారీగా నగదు స్వాధీనం: ఏసీబీ

హైదరాబాద్-నవభూమి: ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.

అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు.

బాలయ్యకు అభినందనల వెల్లువ

అమరావతి-నవభూమి: అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర హీరో బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ..71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు సందర్భంగా మామయ్య అభినందనలు.

ధర్మస్థల మరణాల మిస్టరీ కేసు..

ఘటనా స్థలిలో బయటపడ్డ మానవ అవశేషాలు



ధర్మస్థల-నవభూమి: కర్ణాటకలోని ప్రముఖ క్షేత్రం ధర్మస్థలలో అనుమానాస్పద మరణాలు మిస్టరీ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ కేసు దర్యాప్తునకు కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్.. నేత్రావతి నదికి సమీపంలోని అటవీ ప్రాంతంలో తవ్వకాలు జరుపుతోంది. ఈ క్రమంలో గురువారం (జులై 31న) మానవ శరీర అవశేషాలు వెలుగుచూశాయి. దానికి పురుషునికి చెందిన అస్థిపంజరంగా భావిస్తున్నారు. పూర్తిస్థాయి నిర్ధారణకు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్టు ప్రత్యేక విచారణ బృందం (%ూ×%) అధికారులు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ స్టెల్లా వర్గీస్, వైద్యులు, క్రైమ్ బ్రాంచ్ అధికారులతో కూడిన బృందం అవశేషాలను స్వాధీనం చేసుకుంది. గతంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తాను 1995 నుంచి 2014 మధ్య 20 ఏళ్లలో 100 పైగా మృతదేహాలను పాతిపెట్టినట్టు సిట్‌కు చెప్పినట్టు సమాచారం. జులై 28న ధర్మస్థలకు అతడ్ని సిట్ అధికారులు తీసుకెళ్లగా.. 13 అనుమానిత ప్రదేశాలను చూపించాడు. దీంతో తవ్వకాలు మొదలుపెట్టగా.. జులై 30 వరకు మొత్తం ఐదు ప్రదేశాల్లో ఎలాంటి మానవ అవశేషాలు లభ్యం కాలేదు. కానీ, గురువారం ఉదయం ఆరో ప్రదేశంలో తవ్వకాలు జరపగా మానవ అవశేషాలు లభించాయి. తవ్వకాల్లో తొలుత రెండు గుర్తింపు కార్డులు లభించాయి. వీటిలో ఒకటి మహిళ పేరు మీద ఉన్న రూపే డెబిట్ కార్డు, ఇంకోటి పురుషుడికి పేరు మీదున్న పాన్ కార్డు. పాన్ కార్డుపై వివరాలు ఆధారంగా ఆ వ్యక్తిని బెంగళూరు గ్రామీణ జిల్లా నెలమంగల తాలూకాకు చెందిన సురేష్‌గా గుర్తించారు. అతడు 2025 మార్చిలో అనారోగ్యంతో మృతి చెందాడని, అంత్యక్రియలు స్వగ్రామంలోనే జరిగాయని కుటుంబసభ్యులు నిర్ధారించారు. మద్యానికి బానిసైన సురేష్.. ధర్మస్థలకు వచ్చినప్పుడు పాన్ కార్డు పోగొట్టుకుని ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు మర్డర్ మిస్టరీ: హిందువును పెళ్లాడిందనే.. కూతుర్ని చంపేశాడుడెబిట్ కార్డు విషయమై బ్యాంకు నుంచి ఇంకా వివరాలు అందించలేదని సిట్ అధికారులు తెలిపారు. ఆమె ఎవరు? అనేది దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుడు చూపిన ప్రదేశాల్లో తవ్వకాల్లో మరిన్ని మానవ అవశేషాలు బయటపడే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారికంగా ఇంకా వివరాలు రావాల్సి ఉంది. కాగా, ఈ కేసులో బడాబాబులే ఉన్నారని, వారిని కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దక్షిణ కన్నడ జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం ధర్మస్థల ఆలయం. ఈ ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచీ భక్తులు భారీగా వచ్చి.. మంజునాథ స్వామిని దర్శించుకుంటారు. గతంలో అక్కడ పనిచేసిన పారిశుద్ధ్య కార్మికుడు చాలా మంది మహిళలు, అమ్మాయిలు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తనచేతులతో పూడ్చి పెట్టానని ఫిర్యాదు చేశాడు. వీరంతా అనుమానాస్పద రీతిలో అదృశ్యమైనవారేనని, అత్యాచారాలకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నాయని చెప్పడం

ఆపరేషన్ శివ్‌శక్తి.. 100 రోజుల్లో 12 మంది హతం

(1వపేజీ తరువాయి) పహల్గాం దాడి తర్వాత దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా దళాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. ఇందులో భాగంగా జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్‌లు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌ల ద్వారా 100 రోజుల్లో 12 మంది మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లను అంతం చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. హతమైన 12 మందిలో ఆరుగురు పాకిస్థాన్ ఉగ్రవాదులు కాగా.. మిగతా వారు జమ్ము కశ్మీర్‌లో జరిగిన ప్రధాన ఉగ్రదాడుల్లో పాల్గొన్న స్థానికులు.

ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. మే 6-7 మధ్య చేపట్టిన ఈ ఆపరేషన్ సందర్భంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. ఈ దాడిలో 100 మందికిపైగా ఉగ్రవాదులను త్రివిధ దళాలు మట్టుబెట్టాయి. ఆ తర్వాత పలు ఆపరేషన్‌ల ద్వారా ఉగ్రవాద ఏరివేతను కొనసాగించాయి. వీటిలో అత్యంత ముఖ్యమైనది 'ఆపరేషన్ మహాదేవ్' ఈ ఆపరేషన్‌లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతమార్చాయి. జులై 28న శ్రీనగర్‌లోని దచిగామ్ ప్రాంతం సమీపంలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదులు సులేమాన్, ఆఫ్ఘన్, జిబ్రాన్ హతమయ్యారు. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరులని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి రోజే శివశక్తి పేరుతో మరో ఆపరేషనును భద్రతా దళాలు మొదలు పెట్టారు. ఈ ఆపరేషన్‌లో సైన్యం మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. పహల్గాం దాడి తర్వాత దక్షిణ కశ్మీర్, షోపియన్, పుల్వామాలో ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు వేట కొనసాగించాయి. షోపియన్‌లోని కెల్లర్ ఫారెస్ట్‌లో జరిగిన ఆపరేషన్‌లోముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతమయ్యారు. మే 15న ట్రాల్‌లోని నాదర్ ప్రాంతంలో జరిగిన మరో ఆపరేషన్‌లో ముగ్గురు ముష్కరులను మట్టుబెట్టాయి. పహల్గాం దాడికి ముందు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దాదాపు 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు చురుకుగ్గా పని చేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు గుర్తించాయి. వాటిల్లో 110-130 మంది ఉగ్రవాదులు ఉన్నట్లు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో దాదాపు 70 నుంచి 75 మంది ఉగ్రవాదులు చురుగ్గా ఉండగా.. జమ్ము, రాజౌరి, పూంచ్‌లో 60-65 మంది ఉగ్రవాదులు ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

జాతీయ ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి'

జాతీయ అవార్డుల జాబితా

ఫీచర్ ఫిల్మ్ కేటగిరీ

ఉత్తమ జాతీయ చిత్రం: 12%ష్ట% ఫెయిల్ (హిందీ)

ఉత్తమ నటుడు: షారుక్ ఖాన్ (జవాన్, హిందీ) విక్రాంత్ మస్సే (12%ష్ట% ఫెయిల్, హిందీ)

ఉత్తమ నటి: రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే, హిందీ)

ఉత్తమ సహాయ నటుడు: విజయ రాఘవన్ (పూక్కాలం, మలయాళం), ముత్తుపెట్టాయ్ సోము భాస్కర్ (పార్కింగ్, తమిళం)

ఉత్తమ సహాయ నటి: ఊర్వశి (ఉల్లుకు, మలయాళం), జానకీ బోడివాలా (వష్, గుజరాతీ)

ఉత్తమ దర్శకత్వం: సుదీప్తో సేన్ (ది కేరళ స్టోరీ, హిందీ)

ఉత్తమ తెలుగు చిత్రం: భగవంత్ కేసరి

ఉత్తమ తమిళ చిత్రం: పార్కింగ్

ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ అవార్డు: ఉత్పల్ దత్త (అస్సామీ)

ఉత్తమ సంగీత దర్శకత్వం: జీవీ ప్రకాశ్ కుమార్ (వాతి, తమిళం)

ఉత్తమ నేపథ్య సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్ (యానిమల్, హిందీ)

ఉత్తమ మేకప్: శ్రీకాంత్ దేశాయ్ (సామ్ బహదూర్, హిందీ)

ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్: సామ్ బహదూర్ (హిందీ)

ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: మోహన్‌దాస్ (2018 - ఎవ్రీ వన్ ఈజ్ ఏ హీరో, మలయాళం)

ఉత్తమ ఎడిటింగ్: మిథున్ మురళి (పూక్కాలం, మలయాళం)

ఉత్తమ సౌండ్ డిజైన్: సచిన్ సుధాకరన్, హరి హరన్ మురళీ ధరన్ (యానిమల్, హిందీ)

ఉత్తమ స్క్రీన్‌ప్లే (ఒరిజినల్): సాయి రాజేశ్ నీలం (బేబీ, తెలుగు), రామ్‌కుమార్ బాలకృష్ణన్ (పార్కింగ్, తమిళం)

ఉత్తమ సంభాషణలు: దీపక్ కింగ్రానీ (సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై, హిందీ)

ఉత్తమ సినిమాటోగ్రఫీ: పసంతను మొహపాత్రో (ది కేరళ స్టోరీ, హిందీ)

ఉత్తమ నేపథ్య గాయని: శిల్పారావు (జవాన్ - చెలియా, హిందీ)

ఉత్తమ నేపథ్య గాయకుడు: పీవీన్ ఎస్ రోహిత్ (బేబీ, తెలుగు)

ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్: సుకృతివేణి (గాంధీతాత చెట్టు), కబీర్ ఖండారీ, త్రిష థోసర్, శ్రీనివాస్ పోకలే, భార్గవ్ జగ్దీప్ (జిప్సీ, నాల్ 2, మరాఠీ)

ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ చిత్రం: హనుమాన్ (తెలుగు)

ఉత్తమ బాలల చిత్రం: నాల్ (మరాఠీ)

ఉత్తమ జాతీయ సమగ్రత, సామాజిక విలువల చిత్రం: సామ్ బహదూర్ (హిందీ)

ఉత్తమ ప్రజాదరణ చిత్రం: రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ (హిందీ)

ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు: ఆశిష్ బెండే (ఆత్మపాంప్లెట్, మరాఠీ)

నాన్-ఫీచర్ ఫిల్మ్ కేటగిరీ

ఉత్తమ నాన్-ఫీచర్ చిత్రం: ఫ్లవరింగ్ మ్యాన్ (హిందీ)

ఉత్తమ స్క్రిప్ట్: సన్ ఫ్లవర్స్ వోర్ ది ఫస్ట్ వన్స్ టు నో (కన్నడ)

ఉత్తమ వాయిస్ ఓవర్: ది సేక్రెడ్ జాక్ - ఎక్స్‌ప్లోరింగ్ ది ట్రీస్ ఆఫ్ విషెస్ (ఇంగ్లీష్)

ఉత్తమ సంగీత దర్శకత్వం: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ)

ఉత్తమ ఎడిటింగ్: మూవింగ్ ఫోకస్ (ఇంగ్లీష్)

ఉత్తమ సౌండ్ డిజైన్: దుందగిరి కే ఫూల్ (హిందీ)

ఉత్తమ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళం)

ఉత్తమ దర్శకత్వం: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ)

ఉత్తమ ఆర్ట్స్/కల్చర్ చిత్రం: టైమ్‌లెస్ తమిళనాడు (ఇంగ్లీష్)

ఉత్తమ బయోగ్రాఫికల్ చిత్రం: మా బావు, మా గావ్ (ఒడిశా), లెంటినో ఓవో ఏ లైట్ ఆన్ ది ఈస్ట్రన్ హారిజాన్ (ఇంగ్లీష్)

ఉత్తమ పరిచయ దర్శకుడు: మావ్: ది స్పిరిట్ డ్రీమ్స్ ఆఫ్ చెరా (మిజో)

స్పెషల్ మెన్షన్ చిత్రాలు: నేకల్: క్రానికల్ ఆఫ్ ప్యాడీ మ్యాన్ (మలయాళం), ది సీ అండ్

చర్చకు రండి.. బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ఓపెన్ ఛాలెంజ్

హైదరాబాద్-నవభూమి: తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీని రాజకీయ సభగా మార్చారు:కార్పొరేటర్ దేదీప్య

ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య.

ఉచిత కరెంటు, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(1వపేజీ తరువాయి) భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని ప్రకారం కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి పదవిని చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తూ.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ఎన్నికల సంఘం వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం.. దేశంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించే బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంటుంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఆయన రాజీనామా తర్వాత ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంది. ఈ కీలకమైన రాజ్యాంగ పదవిని వీలైనంత త్వరగా భర్తీ చేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదలతో ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ ఆగస్టు 21. నామినేషన్ల పరిశీలన తర్వాత అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి ఆగస్టు 24వ తేదీ వరకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, ఓట్ల లెక్కింపు ఉండనున్నాయి. అదే రోజు అంటే ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ

భారత ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఎన్నుకుంటారు. ఈ ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభలోని ఎన్నికైన మరియు నామినేట్ చేయబడిన సభ్యులు ఉంటారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర శాసనసభల సభ్యులకు ఓటు హక్కు ఉండదు, ఇది రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియకు భిన్నంగా ఉంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేయడానికి ఒక ప్రత్యేక పెన్నును ఉపయోగిస్తారు. ఇది ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్లకు అందించబడుతుంది. ఇది ఎన్నికల గోప్యతను, పారదర్శకతను కాపాడటానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన నిబంధన. ఉపరాష్ట్రపతిగా పోటీ చేసే అభ్యర్థికి కనీసం 20 మంది ప్రపోజర్లు, 20 మంది సెకండర్లు ఉండాలి. ఈ అభ్యర్థి తప్పనిసరిగా 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. అలాగే రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి అర్హతలు ఉండాలి. జగదీప్ దన?డ్ రాజీనామా ఆరోగ్య కారణాల వల్ల జరిగిందని ప్రచారం జరిగినప్పటికీ.. దానిపై ఇంకా అధికారికంగా పూర్తి స్పష్టత లేదు. అయితే ఈ హఠాత్పరిణామం దేశ రాజకీయాలలో అన

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శనివారం 02 ఆగస్టు 2025

బిహార్ ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసిన ఈసీ



న్యూఢిల్లీ-నవభూమి: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నేపథ్యంలో కీలకమైన ముసాయిదా జాబితా ను ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు విడుదల చేసింది. 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90,817 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా జాబితా ఇది. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో రాష్ట్రంలోని 38 జిల్లాల కలెక్టర్లు

ముసాయిదా జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశారు. ఫిర్యాదుల జాబితా అందుబాటులో లేనప్పటికీ, ఓటర్లు తమ పేర్లను ఈసీ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.ముసాయిదా జాబితా పబ్లిష్ కావడంతో 'క్లెయిమ్స్, అబ్జెక్షన్స్' సమయం మొదలైంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు చేసుకునేందుకు గడువు విధించారు. తమ పేర్లు పొరపాటున జాబితాలో చోటుచేసుకోని పక్షంలో దానిని సరిచేయాల్సిందిగా అధికారులను ఓటర్లు సంప్రదించవచ్చు. ఇది రాజకీయ పార్టీలకు, ఎన్నికల కమిషన్‌కూ కూడా కీలక దశగా చెప్పుకోవచ్చు.

తలైవరే... సౌఖ్యమా..

చెన్నై-నవభూమి: డీఎంకే అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీ ర్‌సెల్వం (ఓపీఎస్) గురువారం రెండుసార్లు కలుసుకుని రాజకీయ కలకలం సృష్టించారు. ఉదయం అడయార్ కళాక్షేత్ర ప్రాంతంలో స్టాలిన్ వాకింగ్‌కు వెళ్తుండగా ఓపీఎస్ తారసపడ్డారు. ఇద్దరూ ఐదు నిమిషాలపాటు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. స్టాలిన్ ఆరోగ్యం ఎలా ఉందని ఓపీఎస్ అడిగారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నానని స్టాలిన్ తెలిపారు.ఆ తర్వాత గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఓపీఎస్ ఆళ్వార్‌పేటలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఓపీఎస్ కలుసుకున్నారు. ఎన్డీయే నుండి వైదొలగినట్లు ప్రకటించిన కొద్ది సేపటికే ఆయన స్టాలిన్ నివాసగృహానికి వెళ్ళటంతో డీఎంకేతో పొత్తు పెట్టుకోవడానికే వెళ్ళారంటూ ప్రచారం జరిగింది. సుమారు అరగంటసేపు స్టాలిన్‌తో ఆయన సమావేశం కావటం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సమావేశం అనంతరం ఓపీఎస్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోగ్యం గురించి వాకబు చేసేందుకే మర్యాదపూర్వకంగా కలుసుకున్నానని చెప్పారు. అదే సమయంలో రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు లేరన్నారు. జయలలిత హయాంలో 25 యేళ్లపాటు అన్నాడీఎంకేకు సేవలందించానని తెలిపారువిజయ్ నాయకత్వంలోని టీవీకేతో పొత్తుపెట్టుకుంటారా? అని విలేఖరులు ప్రశ్నించినప్పుడు ఎన్నికల సమయంలో ఏవైనా జరుగవచ్చన్నారు. స్టాలిన్‌ను పరామర్శించేందుకే కలుసుకున్నానని, ఎన్నికల పొత్తులు గురించి ఆయన అడగలేదని, తానూ ప్రస్తావించలేదని, ఇరువురి భేటీ మర్యాదపూర్వకంగానే సాగిందన్నారు.

తుంగభద్రకు వరద తగ్గుముఖం..

బళ్లారి-నవభూమి: పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తుంగభద్ర నుంచి బుధవారం వరకు 20 క్రస్ట్‌గేట్ల నుంచి నీటిని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే.. వరద తగ్గుముఖం పట్టడంతో గురువారం కేవలం ఐదు క్రస్ట్‌గేట్లకు పరిమితం చేశారు. ప్రస్తుతం రెండు క్రస్ట్‌గేట్లను 5 అడుగులు మేరకు ఎత్తి ఒక్కో గేటు నుంచి 5,326 క్యూసెక్కులు,మరో మూడు గేట్లను 3.5 అడుగుల మేరకు ఎత్తి ఒక్కోగేటు నుండి 3,870 క్యూసెక్కుల చొప్పున మొత్తం 22,262 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో గురువారం మధ్యాహ్నం 12గంటల నాటికి జలాశయంలో నీరు 1624.83 అడుగులకు చేరగా, జలాశయంలో 75.93 టిఎంసీల నీటికి పరిమితం చేశారు.

పెళ్లికి ముందు.. హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరి చేయాలి

హుబ్బళ్ళి-నవభూమి: పెళ్ళికి ముందే హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరి చేయాలనే చట్టం తీసుకురా వాలని హుబ్బళ్ళికి చెందిన ప్రముఖ వైద్యులు భరత్‌రాజ్ పి యాళగి రెండోసారి ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్ళ కిందటనే ఇటువంటి ప్రస్తావన ఒకటి వచ్చిందనే విషయం వెలుగులోకి వచ్చింది.బెంగళూరు: పెళ్ళికి ముందే హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరి చేయాలనే చట్టం తీసుకురావాలని హుబ్బళ్ళికి చెందిన ప్రముఖ వైద్యులు భరత్‌రాజ్ పి యాళగి రెండోసారి ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్ళ కిందటనే ఇటువంటి ప్రస్తావన ఒకటి వచ్చిందనే విషయం వెలుగులోకి వచ్చింది. మేఘాలయ ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.కర్ణాటకలో అమలులోకి తీసుకువస్తే దేశంలోనే తొలి సాధన కానుందన్నారు. 1996-97లో పెళ్ళికి ముందే హెచ్ఐవీ పరీక్షలు జరిపేందుకు తగిన బిల్లును ప్రైవేటు రూపంలో తీసుకువచ్చేందుకు అప్పటి విధానపరిషత్ సభ్యులు హెచ్‌కె పాటిల్ తీసుకురావాల్సి ఉండేదన్నారు. 2005లో ధరంసింగ్ ప్రభుత్వంలో హెచ్‌కే పాటిల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తావించానన్నారు. కొన్ని కీలక అంశాలతో చట్టం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయన్నారు. కానీ రాజకీయ కారణాలతో సాధ్యం కాలేదన్నారు. విద్యాపరంగా అభ్యుదయ అభిప్రాయాల దృష్టితో రాష్ట్రంలో ఇప్పుడైనా బిల్లును తీసుకురావాలని కోరారు.ఇటీవలే శాసనసభా వ్యవహారాలు, న్యాయశాఖా మంత్రి హెచ్‌కె పాటిల్‌తె ఇటీవలే చర్చలు జరిపినట్లు తెలిపారు. మరో పదిరోజులలో జరిగే శాసనసభ సమావేశాలు లేదా చలికాలం వేళ అయినా బిల్లును తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. మూడు దశాబ్దాలతో పోల్చినా హెచ్ఐవీ సమాజంలో పూర్తిగా తొలగలేదన్నారు. పైగా వ్యాధిని పూర్తిగా నియంత్రించే మందులు రాలేదన్నారు. పెళ్ళికి ముందు హెచ్ఐవీ పరీక్షలు జరిపించడం అనే ప్రక్రియలో ఎటువంటి తప్పు లేదన్నారు. ముందుగా జబ్బును తెలుసుకోవడం ద్వారా భాగస్వామికి ప్రత్యేకంగా పుట్టబోయే చిన్నారులకు జబ్బు నుంచి రక్షించినట్లు అవుతుందన్నారు.1992 నుంచి వివిధ జబ్బులతో వచ్చే రోగులకు వారి బంధువులకు హెచ్ఐవీ గురించి చైతన్యం తీసుకువచ్చానన్నారు. అప్పట్లో తన ఆలోచనలను అపహాస్యం చేశారన్నారు. దేశంలో ఎయిడ్స్ ప్రభావం ఎంతస్థాయికి తీసుకెళ్ళిందనేది అందరికీ తెలిసిందే అన్నారు. ఓ డాక్టర్‌గా కనీసం 500 పెళ్ళిళ్ళను నిలిపివేశానన్నారు. పెళ్ళి పత్రికలతో వచ్చే వారికి పలు విధాలుగా చైతన్యం కలిగించి పరీక్షలు జరిపించి రద్దు చేయించానన్నారు. కనీసం పదివేల మందికి వ్యాధి పట్ల చైతన్యం కలిగించామన్నారు. పెళ్ళికి మూడు నెలల ముందే పరీక్షలు జరిపించుకోవాలని సూచిస్తానన్నారు.

తద్వారా నిశ్చితార్థం వంటి ప్రక్రియలు జరుగవన్నారు. వ్యాధి ఉన్నట్లు తేలితే పెళ్ళికి దూరంగా ఉండటం ద్వారా ఒకరిని వ్యాధి నుంచి జీవిత కాలం కాపాడినట్లే అన్నారు. ప్రస్తుతం మేఘాలయ, గోవా, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలోను ఇటువంటి చట్టంతీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పెళ్ళికి ముందు ఒక్కరే కాదని వధూవరులు ఇద్దరూ పరీక్షలు జరిపించుకోవాలన్నారు, పెళ్ళికి ముందు చదువు, ఉద్యోగం, ఆస్థుల వంటి విషయాలకు ఎంతగా ప్రాధాన్యం ఇస్తారో అంతకంటే ఆరోగ్యానికి కూడా ఉండాలనేది తన ఆశయమన్నారు.

రోహింగ్యాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ-నవభూమి:దేశంలోని రోహింగ్యాల సమస్యపై సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. రోహింగ్యాలు శరణార్థులా? లేక అక్రమంగా ప్రవేశించినవారా? అనేది తేల్చాల్సి ఉందని పేర్కొంది. ఇదే పెద్ద సమస్య అని.. దీనిపై ముందు స్పష్టత వస్తే ఇతర అంశాలు సులువుగా పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించింది. రోహింగ్యాల అంశంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా పై విధంగాజస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ ఎన్. కోటిశ్వర్ సింగ్‌లతో కూడిన తిసభ్య ధర్మాసనం స్పందించింది.రోహింగ్యాలు శరణార్థులైతే వారికి ఏ విధమైన రక్షణ, హక్కులు, సౌకర్యాలు కల్పించాలి? శరణార్థులు కాకుండా అక్రమ చొరబాటుదారులై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారి నిర్బంధం, దేశ బహిష్కరణ న్యాయ సమ్మతమా? చొరబాటుదారులైతే వారిని నిర్బంధంలో ఉంచగలమా? లేక బెయిల్‌పై విడుదల చేయాలా? రోహింగ్యాలు నిర్బంధించిన శరణార్థి శిబిరాలలో ఉంటున్నవారికి, తాగునీరు, మౌలిక సౌకర్యాలు, విద్య వంటి అవసరాలు అందిస్తున్నారా? అక్రమంగా ప్రవేశిస్తే భారత ప్రభుత్వం వారిని చట్టపరంగా తప్పనిసరిగా దేశ బహిష్కరణ చేయాలా? అనే అంశాలను ధర్మాసనం లేవనెత్తింది. విచారణను మూడు వర్గాలుగా విభజించింది. రోహింగ్యాలపై ప్రత్యక్షంగా సంబంధించినవి, రోహింగ్యాలకు సంబంధం లేనివి, ఇతర స్వతంత్ర అంశాలుగా వర్గీకరించింది. ఈ మూడు వర్గాలకూ వేర్వేరు తేదీల్లో విచారణ చేపడతామని కోర్టు పేర్కొంది. ప్రతి బుధవారం వరుసగా విచారణలు కొనసాగిస్తామని వెల్లడించింది.పిటిషనర్ల తరఫున న్యాయవాదులు రోహింగ్యాలను నిరంతరం నిర్బంధంలో ఉంచలేరని, ఇది మానవ హక్కులకు విరుద్ధమని వాదించారు. పిటిషన్లు ఎందుకు కలిపి విచారిస్తున్నారన్న ప్రశ్నపై "విషయాల మధ్య సామాన్యత ఉంది... ముఖ్యంగా నిర్బంధం అంశం ప్రధానమైంది' అని న్యాయవాదులు బదులిచ్చారు. మే 8 నాటి విచారణలో రోహింగ్యాలు భారత చట్టాల ప్రకారం విదేశీయులుగా తేలితే, వారిని దేశం నుంచి బహిష్కరించాల్సిందే అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కేంద్రం ఇది వరకే అక్రమంగా ప్రవేశించిన రోహింగ్యాలకు దేశ:లో ఉండే హక్కులేదని తేల్చిచెప్పింది.అలాగే, మే 16న, పిటిషనర్ మొహమ్మద్ ఇస్మాయిల్ సహా పిటిషనర్లు.. 43 మంది రోహింగ్యాలను ఆండమాన్ దీవుల్లో నిర్బంధించారనే ఆరోపణలపై ధర్మాసనం స్పందిస్తూ.. దేశం క్లిష్ట సమయంలో ఉన్నపుడు, ఊహాజనిత ఆరోపణలు చేయకండి' అని ఖండించింది. అలాగే ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంస్థ గుర్తింపు కార్డుల వల్ల భారత చట్టాల ప్రకారం వారికి ఎటువంటి ప్రయోజనం ఉండదని అభిప్రాయపడింది. దేశంలో 12 రాష్ట్రాల్లో రోహింగ్యాలు నివసిస్తున్నట్లు కేంద్ర నివేదికలు తెలిపింది. ఢిల్లీ, తెలంగాణ, ఉత్తర్ ప్రదేశ్ పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు సహా ఇంకొన్ని రాష్ట్రాల్లో వీరు ఉంటున్నప్పటికీ.. కచ్చితంగా ఎంత మంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని హోంశాఖ గతంలో వెల్లడించింది.

భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం కుట్రే.. సీఆర్ఎస్ సంచలన నివేదిక

చెన్నై-నవభూమి:తమిళనాడులో 2014 అక్టోబర్‌లో సంభవించిన మైసూర్-దర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రమాదానికి కారణం సాంకేతిక లోపం కాదని, గుర్తు తెలియని వ్యక్తుల విధ్వంసమేనని రైల్వే భద్రతా కమిషనర్ విచారణలో తేలింది. ఈ దర్యాప్తు నివేదిక ఇప్పుడు వెలువడగా.. అందులోని విషయాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.సదరన్ సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఎ.ఎం. చౌదరి నిర్వహించిన విచారణ ప్రకారం.. కావరాపేట రైల్వే స్టేషన్‌లో రైలు పట్టాల ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను దుండగులు బలవంతంగా మార్చారు. రైలు మెయిన్ లైన్‌లో వెళ్లడానికి బదులుగా.. లూప్ లైన్‌లోకి ప్రవేశించేలా ట్రాక్‌లోని భాగాలను బలవంతంగా తొలగించారు. దీంతో వేగంగా వస్తున్న భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు లూప్ లైన్‌లోకి వెళ్లి అక్కడ నిలిచి ఉన్న గూడ్స్ రైలును వెనుక వైపు నుంచి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదం ఆటోమెటిక్ లేదా పరికరాల ఆకస్మిక వైఫల్యం వల్ల జరగలేదని.. ఉద్దేశపూర్వక మార్పుల వల్లే జరిగిందని నివేదిక స్పష్టం చేసింది. దీనిని 'విధ్వంసం'గా నివేదిక పేర్కొంది.ఈ నివేదిక ఫలితంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బలహీన ప్రాంతాలను గుర్తించి, పహారాను పెంచాలని సీఆర్ఎస్ రైల్వేలకు సిఫార్సు చేసింది. దీనిపై స్పందించిన రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ద్వారా భద్రతను బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా.. ఈ ప్రమాదం సమయంలో లోకో పైలట్ జీ. సుబ్రహ్మణి ప్రదర్శించిన అప్రమత్తతను నివేదిక ప్రశంసించింది. ప్రమాదం గుర్తించిన వెంటనే ఆయన అత్యవసర బ్రేక్‌లను వేయడం వల్ల రైలు వేగం తగ్గిందని.. ఫలితంగా ప్రమాద తీవ్రత తగ్గి, ప్రాణా నష్టం జరగకుండా నివారించగలిగారని పేర్కొంది.సుబ్రహ్మణి ఈ ప్రశంసనీయ చర్యలను రైల్వేశాఖ గుర్తించాలని వివరించింది. అలాగే ఆయనకు 'అతి విశిష్ఠ రైల్ సేవా పురస్కార్' ఇవ్వాలని సీఆర్ఎస్ సిఫార్సు చేసింది. ఈ నివేదిక, రైల్వే భద్రత, విధ్వంసకర చర్యలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి రైల్వేలు తీసుకునే చర్యలు కీలకమని భావిస్తున్నారు.

ట్యూషన్ టీచర్ దారుణం..: హ్యాండ్ రైటింగ్ బాలేదని, కొవ్వొత్తితో బాలుడి చేయి కాల్చి..!

ముంబై- నవభూమి:దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఒక ట్యూషన్ టీచర్ చేసిన అమానవీయ ఘటన అందరినీ కలచివేస్తోంది. కేవలం చేతి రాత సరిగా లేదనే చిన్న కారణంతో 8 ఏళ్ల బాలుడి చేతిపై కాలుతున్న కొవ్వొత్తితో వాతలు పెట్టి, తీవ్రంగా గాయపరిచింది. ముంబైలోని మలాడ్ ప్రాంతంలో జరిగిన ఈ దారుణ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి క్రూరమైన శిక్షలు విద్యా వ్యవస్థలో కొనసాగుతుండటంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది.మలాడ్‌లోని లక్ష్మీధామ్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న మహమ్మద్ హమ్జా ఖాన్ అనే బాలుడు.. రజశ్రీ రాథోడ్ అనే టీచర్ దగ్గర రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ట్యూషన్‌కు వెళ్తుంటాడు. ఎప్పటిలాగే సోమవారం రోజు కూడా హమ్జా ట్యూషన్‌కు వళ్లాడు. అయితే ఆరోజు ట్యూషన్ సమయంలో హమ్జా రాత సరిగా లేదని ఆ టీచర్‌కు కోపం వచ్చింది. ఆగ్రహంతో ఊగిపోయిన ఆమె.. బాలుడిని శిక్షించాలని నిర్ణయించుకుంది. అమానుషంగా ఒక వెలిగించిన కొవ్వొత్తిని తీసుకొని, దాని మంటపై హమ్జా కుడి అర చేతిని పట్టుకుంది. దీంతో చేయి కాలిపోగా.. నొప్పి భరించలేకపోయిన ఆ బాలుడు గట్టిగా ఏడ్వడం మొదలు పెట్టాడు. బాలుడి ఏడుపు విన్న టీచర్.. అతని తండ్రి ముస్తాకీన్ ఖాన్‌కు ఫోన్ చేసి, వెంటనే వచ్చి హమ్జాను తీసుకెళ్లమని చెప్పింది. ఇంటికి వచ్చిన తర్వాత హమ్జా ఏడుస్తూ జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు వివరించాడు. తన కొడుకు కుడి చేతి అరచేతిపై తీవ్రమైన గాయాలు, వాతలు చూసి ఆ తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. వెంటనే వారు టీచర్ దగ్గరకు వెళ్లి నిలదీయగా.. ఆమె తన తప్పును అంగీకరించింది. బాలుడి రాత సరిగా లేకపోవడం వల్లే తాను అలా చేశానని చెప్పింది. దీంతో ఆగ్రహించిన హమ్జా తల్లిదండ్రులు కురార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు ఈ ఫిర్యాదును స్వీకరించి.. టీచర్ రజశ్రీ రాథోడ్‌పై జువెనైల్ జస్టిస్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పిల్లలకు చదువుతో పాటు సరైన బుద్ధులు నేర్పించి.. ప్రయోజకులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత కలిగిన ఉపాధ్యాయులే ఇలాంటి దారుణాలకు పాల్పడటం విద్యా వ్యవస్థకే మాయని మచ్చని బాలుడి తల్లిదండ్రులు వివరిస్తున్నారు. పిల్లల మానసిక ఆరోగ్యాన్ని, భద్రతను నిర్లక్ష్యం చేసి, భయపెట్టే శిక్షలతో వారిని వేధించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని చెబుతున్నారు.

అసెంబ్లీలో పేకాట ఆడాడని మంత్రి పదవి నుంచి తొలగించమంటే..

కొత్త శాఖ కేటాయించిన సర్కారు!

మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రి మాణిక్ రావ్ కొటాటే.. రమ్మీ ఆడారంటూ వార్తలు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై ఆయన ఇప్పటికే క్లారిటీ కూడా ఇచ్చారు. తానేమీ గేమ్స్ ఆడలేదని.. అదొక పాపప్ నోటిఫికేషన్ అని చెప్పారు. కానీ ప్రజలు, విపక్షాలు మాత్రం ఆయన్ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే తాజాగా రాష్ట్ర సర్కారు ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా మాణిక్ రావ్ కొటాటేను పదవి నుంచి తొలగించకుండా.. క్రీడల శాఖను అప్పగించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.ఈ ఘటన ఆగస్టు 1న రాష్ట్ర అసెంబ్లీలో జరిగింది. సభలో కీలక అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో వ్యవసాయ మంత్రి మాణిక్ రావ్ కోకాటే తన మొబైల్‌లో రమ్మీ గేమ్ ఆడుతూ కెమెరాలకు చిక్కారు. ఈ వీడియో క్లిప్ తక్కువ సమయంలోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో.. ఒక మంత్రి ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం మహారాష్ట్ర ప్రజలను అవమానించడమేనని ప్రతిపక్షాలు మండిపడ్డాయి.ఈ వివాదంపై మాణిక్ రావ్ కోకాటే మొదట్లో ఆ ఆరోపణలను ఖండించారు. తాను మహారాష్ట్ర ద్విసభల శాసన సభలో దిగువ సభ కార్యకలాపాలను ఎగువ సభ నుంచి పర్యవేక్షించడానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు. అయితే ఆ సమయంలో తన ఫోన్‌లో ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటన పాపప్ అయిందని వివరించారు. దాన్ని కొన్నిసార్లు దాటవేయడానికి ప్రయత్నించినా కుదరలేదని, మూడో ప్రయత్నంలోనే అది పని చేసిందని చెప్పారు. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో స్పష్టంగా రమ్మీ ఆడుతున్నట్లు చూపించడంతో ఆయన వివరణ ఎవరూ నమ్మలేదు.ఇలా ఈ వ్యవహారంపై మరింత పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రంగంలోకి దిగారు. ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి ఈ ఘటనపై చర్చించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. దీంతో అందరూ ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని భావించారు. కానీ సర్కారు ఊహించని నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా మాణిక్ రావ్ కోటాటేను వ్యవసాయ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించి.. క్రీడలు, యువజన సంక్షేమ శాఖకు బదిలీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖను.. ఇప్పటి వరకు క్రీడాశాఖను చూసిన ఎన్సీపీ మంత్రి దత్తాత్రేయ భరణెకు అప్పగించారు.అయితే ఈ విషయాన్ని నేరుగా వెల్లడించిన సర్కారు వర్గాలు.. షాకింగ్ కామెంట్లు చేశాయి. వివాదాస్పదమైన చర్యలకు పాల్పడే మంత్రులపై తీవ్ర పరిణామాలు తప్పవనే సంకేతాలు ఇచ్చినందుకే ఈ మంత్రివర్గ మార్పు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కానీ దీనిపై కూడా విపక్షాలు ఫైర్ అవుతున్నాయి. అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రిని పదవి నుంచి తొలగించకుండా కేవలం శాఖను మార్చడం జవాబుదారీ తనం అనిపించుకోదని వివరిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నేతలు దీనిపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఆయనకు క్రీడల శాఖను అప్పగించడమంటే అసెంబ్లీలో రమ్మీ ఆడటాన్ని అధికారికంగా అనుమతించినట్లేనని చెప్పారు.

చిరువ్యాపారులకు గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం.. అదేంటో తెలిస్తే..

చెన్నై-నవభూమి:గ్రామాల్లో చిరువ్యాపారులకు లైసెన్స్ అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కార్పొరేషన్, మున్సిపాలిటీల్లోని వాణిజ్య దుకాణాలకు లైసెన్స్ ఉన్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని చిరు వ్యాపారులు కూడా లైసెన్స్ పొందాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం(ప్రకటించింది. టీ దుకాణాల నుంచి కల్యాణ మండపాల వరకు రూ.250 నుంచి రూ.50,000 వరకు ఫీజుగా చెల్లించి లైసెన్స్ పొందాలని సూచించింది.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించిన నేపథ్యంలో, ఈ విషయమై అధ్యయనం చేసేందుకు ఒక కమిటీ వేస్తామని మంత్రి పెరియస్వామి(తెలిపారు. అలాగే, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వ్యాపార సంఘాలు కూడా వినతి పత్రం సమర్పించాయి. ఈ క్రమంలో, గ్రామాల్లో చిరు వ్యాపారాలకు లైసెన్స్ అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

హీరో విజయ్‌కి ఖుష్బూ ఆహ్వానం.. కలిసి నడుద్దాం.. మా కూటమిలోకి రండి

చెన్నై-నవభూమి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమితో కలిసి పోటీ చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఖుష్బూ() 'తమిళ వెట్రి కళగం' (టీవీకే) అధినేత విజయ్‌కి విజ్ఞప్తి చేశారు. విజయ్ తనకు చిన్న తమ్ముడు లాంటివాడని, డీఎంకేను ఓడించేందుకు తమ కూటమిలో చేరాలని సూచించారు. చెన్నైలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే-బీజేపీ కూటమి ఏర్పాటుకావడం సంతోషంగా ఉందన్నారు.విజయ్ ఇప్పుడే రాజకీయాల్లోకి వచ్చారని, వచ్చిన వెంట నే విజయాలు రావని, ఈ విషయం విజయ్ కూడా బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సినిమాల్లో అగ్రస్థానంలో వున్నా... రాజకీయాల్లోకి వారు ఆశించిన విజయాలు దక్కవన్నారు. ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత కాలం వేరని, ప్రస్తుతం కాలం మారిందన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే(%ణవీఖ%)కు ఓడించాలని విజయ్ పిలుపునిచ్చారని, అదే నినాదంతో తామున్నామని తెలిపారు. డీఎంకేను గద్దె దింపాలని అన్నాడీఎంకే-బీజేపీ కూటమి ఏర్పాటైందని,

ఈ కూటమిలోకి విజయ్ రావాలని ఖుష్బూ పిలుపునిచ్చారు. అలాగే, బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయనున్నామన్నారు. ముఖ్యంగా, దక్షిణ చెన్నై పరిధిలోని నాలుగు శాసనసభ నియోజకవర్గాలను నలుగురు ఉపాధ్యక్షులతో పర్యవేక్షిస్తున్నామని, ఇంటింటికీ వెళ్లి ప్రధాని మోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషితో పాటు రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అందిస్తున్న చేయూత గురించి వివరించనున్నామని ఖుష్బూ తెలిపారు.

వేగంగా ప్రబలుతున్న డెంగ్యూ

చెన్నై-నవభూమి:రాష్ట్రంలో డెంగ్యూ వ్యాప్తి అధికమవుతోంది. డెంగ్యూ లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో 10 జిల్లాల్లో డెంగ్యూ వ్యాప్తి అధికమవుతోందని ఆరోగ్య శాఖ తెలిపింది. ఆ ప్రకారం, చెన్నై, కాంచీపురం, చెంగల్పట్టు, వేలూరు, విల్లుపురం(, కడలూరు, కోవై, తంజావూరు, తేని, కన్నియాకుమారి తదితర జిల్లాల్లో డెంగ్యూ వ్యాప్తి క్రమక్

అక్షరాల్లో ఒక అరణ్యం - ఆయన పేరే ఎబికే

నిశ్శబ్దంగా వర్షించే
మాటల వనమొకటి
వాటికి పునాదైన
వేదమనుకున్నా
ఆ వేదం పేరే... ఎబికే.

ఓ స్తబ్ధతకూ అర్థమున్నట్టు,
ఓ అక్షరానికీ హృదయం ఉన్నట్టు,
ఓ సంపాదకునికీ గుండె బాధ తెలిసినట్టు
తెలిసింది ఆయనే ఉన్నాడని.

గదిలో నిశ్శబ్దంగా కూర్చున్నా,
వేల గొంతుల్లో ఆయన శబ్దం వినిపిస్తుంది.
అన్ని పత్రికల్లో అక్షర అస్త్రాలు గుప్పించిన,
ఒకే విలువలతో అందరి మనసుల్లో
గూడుకట్టుకున్నాడు.
రేయింబవళ్లా నిద్రని మరిచాడు.
వేతనం కన్నా వృత్తిధర్మం అనే పదాన్ని
బలంగా నమ్మాడు.

అరచేతిలో విశ్వం ఇముడ్చుకున్నట్టు,
అక్షరాల్లో జీవితం ఒదిగించుకున్నాడు.
వాక్యాల్లో విరబూసిన అక్షరాలు
ఏమిటో ఆయన మాత్రమే రాయగలడు.

ఆయన కాలానికొక వాక్యం,
భవిష్యత్తుకి ఒక పాఠం,
పత్రికా యుగానికి ఒక
మూలస్తంభం.

ఒక్కొక్క మాటనూ దండగా ధరిస్తూ,
ఒక్కొక్క పత్రికనూ వేదంగా గౌరవిస్తూ,
ఒక్కొక్క పాఠకుని ప్రాణంగా భావిస్తూ
రాసిన వాక్యాలన్నీ - చరిత్రలో చెరగని
ముద్ర.

ఆయన ఆలోచనలు ఈ సమాజం అంతా
తిరుగుతున్నాయి.
ఆయన వదిలిన వాక్యాలు...
ప్రమేయంగా మారి-
ప్రతి యువ పాత్రికేయ గుండెల్లో
తడబడుతున్నాయి.

-షహనాజ్

హమాస్ క్షణం ఆలోచించాల్సింది

2023 అక్టోబరు 7వ తేదీ... ఇజ్రాయెల్‌పై వేల క్షిపణులు ప్రయోగించే ముందు హమాస్ ఒక్క క్షణం ఆలోచించాల్సింది. "నాది" అని ఇజ్రాయెల్ చెప్పుకుంటున్న భూభాగంలోకి దూసుకెళ్లేముందు ఆలోచించాల్సింది. వేల మందిని చంపి, వందల మందిని బందీలుగా పట్టుకున్నామన్న గర్వానికి ముందు, "ఈ రోజు మాదే... రేపు ఏమవుతుంది?" అనే ప్రశ్నను తమలో తామే వేసుకోవాల్సింది.

అది జరిగి ఉంటే, ఈ రోజు గాజా శిథిలాల నగరంగా మారేది కాదు. రెండేళ్లుగా బాంబుల ధాటికి విలపిస్తూ ఉండేది కాదు. ఏడుపులు, ఆర్తనాదాలు గాలిలో వినిపించేవి కావు."పాలస్తీనా ఎవరిది? ఇజ్రాయెల్ ఆక్రమణదారా?" అనే ప్రశ్నలకు సమాధానాలేవైనా ఉన్నా, ఇజ్రాయెల్ తత్వం ప్రపంచానికి తెలుసు. వారి నాయకులు ఎంత కఠినంగా స్పందిస్తారో అందరికీ తెలుసు."మా పౌరుల్లో ఒక్కరిని చంపితే... మిమ్మల్ని వందమందిని చంపుతాం. మా పై ఒక రాకెట్ వదిలితే వెయ్యి బాంబులు పడతాయి" అనే తీరు, ఇజ్రాయెల్‌కు ప్రత్యేకత. శత్రువు ఎక్కడున్నా చంపే శక్తి ఉన్న దేశంగా పేరు తెచ్చుకుంది. ఈ విషయాలు హమాస్‌కు తెలియకపోవచ్చు?ఒక్కరోజు దూకుడుతో గడియలు విరిచిన హమాస్ ఇప్పుడు విపరీత మూల్యం చెల్లిస్తోంది. తమ వందల రాకెట్లకు ప్రతిగా వేల బాంబులు పడతాయని ఊహించలేకపోయిందా? ఆ ఒక్కరోజు చేసిన పనికి ఇప్పుడు గాజా ప్రజలే శిక్ష అనుభవిస్తున్నారు. హమాస్ నేతలు మట్టిలో కలిసిపోతున్నా, అసలు బాధలు అనుభవిస్తున్నవారు సామాన్యులు.ఇజ్రాయెల్ చర్యల్లో జాలి, దయ, మానవత్వానికి చోటు లేదు. ముందుగా హమాస్ స్థావరాలు, ఆపై ప్రభుత్వ భవనాలు, తర్వాత పాఠశాలలు, ఆస్పత్రులు, శరణార్థుల శిబిరాలు... ఏది అయినా గురితప్పదు. గాజా పూర్తిగా ముట్టడి లో ఉంది. బాహ్య ప్రపంచం నుంచి సహాయం చేరడం లేదు. ఆహారం, ఔషధాలు అందడం లేదు. చిన్నారులు ఆకలితో తల్లడిల్లిపోతున్నారు. ఎముకలు తేలిపోతున్నాయి. ఇది చూస్తున్న ప్రపంచం మాత్రం తలవంచి మౌనంగా ఉంది. ఇజ్రాయెల్ గగన రక్షణ వ్యవస్థ 'ఐరన్ డోమ్' ప్రపంచంలోని అత్యుత్తమ వ్యవస్థల్లో ఒకటి. మోసాద్ అనే నిఘా సంస్థ ప్రపంచంలోకే మేటి. అలాంటిది, 2023 అక్టోబరు 7న హమాస్ దాడిని ఊహించలేదా? అది యూదులకు సెలవుల సమయం. రీఇమ్ ప్రాంతంలో భారీ సంగీతోత్సవం జరుగుతోంది. హమాస్ దాడికి ఇది కావాల్సిన స్థితి. ఇది నిజంగానే మోసాద్ తప్పిదమా? లేక... హమాస్ దాడిని ఓ 'తాకట్టు'గా తీసుకొని, గాజాను నేలమట్టం చేయడానికి మౌనంగా అవకాశం ఇచ్చారా? ఏమైనా కావచ్చు. కానీ హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్‌కి తగిన 'కారణం' దొరికింది. ఆ కారణంతో ఒక్కో అంగుళాన్ని పగులగొడుతోంది. హమాస్ దాడిలో 1500 మంది ఇజ్రాయెలీలు చనిపోయారు. కానీ ప్రతీకారంగా గాజాలో 70 వేల మంది వరకు చనిపోయినట్టు స్వతంత్ర అధ్యయనాలు చెబుతున్నాయి. వీరంతా ఉగ్రవాదులే కాదు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, సామాన్యులే.యునిసెఫ్ ప్రకారం, 2023 అక్టోబరు నుండి 2025 వరకు గాజాలో 50 వేల మందికి పైగా చిన్నారులు మరణించారు లేదా గాయపడ్డారు. వాళ్ల తప్పు ఏమిటి?ఇజ్రాయెల్ ఇప్పుడు ఆస్పత్రులు, పాఠశాలలు, సహాయక కేంద్రాలపైనా దాడులు చేస్తోంది. గాజా ఆకలితో అలమటిస్తోంది. సహాయం అడ్డగించబడి, శరీరం కాకుండా ఆకలిదే మానవుల్ని చంపుతోంది. ఇది ఆధునిక మానవ చరిత్రలో దారుణమైన అధ్యాయంగా మిగిలిపోతుంది.ఒకవేళ హమాస్ యుద్ధం ప్రకటించిందంటే, ఇజ్రాయెల్‌ను ఎదుర్కొనగల సన్నద్ధత ఉందా? సైనికంగా, రాజకీయంగా, అంతర్జాతీయ మద్దతుతో హమాస్‌కు ఎంత బలం ఉంది? నిజానికి ఏయే దేశాలు "సేవ్ పాలస్తీనా" నినాదాల వరకు వచ్చాయి తప్ప... సహాయక చర్యలు అందించలేకపోతున్నాయి. హమాస్ దూకుడు, వీరత్వం అని భావించిన దానికే ఇప్పుడు భయంకరమైన పరిణామాలు ఎదురవుతున్నాయి.పాలస్తీనా ప్రజల జీవితాలను పణంగా పెట్టే హక్కు హమాస్‌కి లేదు. అదే విధంగా, హమాస్ ఉన్మూలన పేరిట సామాన్యులను చంపే అధికారం ఇజ్రాయెల్‌కీ లేదు. ఇజ్రాయెల్ ప్రధానిగా ఉన్న నెతన్యాహూ, మృదుత్వాన్ని వదిలేసి విధ్వంసం దిశగా నడుస్తున్నాడు. ప్రపంచ దేశాలు చేతులు కాలకుండానే చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి తీవ్రంగా స్పందించడంలేదు.

ఈ విధ్వంసం ఎప్పుడు ఆగుతుంది? ఆపేది ఎవరు? ఎవరి తప్పుతో మొదలైందో పక్కన పెడితే... ఇది ఆగకపోతే మనుషులే మిగలరని అర్థం చేసుకోవాలి.

ఇది పూర్తిగా డబ్‌హెడింగ్‌లు లేకుండా, కానీ భాగాల వారీగా గణనీయమైన ప్రవాహాన్ని కొనసాగిస్తూ రూపొందించబడింది.ఇంకా స్పష్టత, సంక్షిప్తత, లేదా ప్రత్యేక శైలి కావాలంటే చెరబండి అవసరమైతే సంపాదకీయ రూపంలో కుదింపుగా తయారుచేస్తాను.

అక్షర యోధుడికి తొంభయ్యవ వసంతోత్సవం

- ఎ.బి.కె. ప్రసాద్‌కి శతకోటి వందనాలు

తెలుగు పత్రికారంగంలో అక్షర పయనానికి మార్గదర్శిగా నిలిచిన ఏ.బి.కె. ప్రసాద్ తెలుగు భాషా పట్ల తన నిబద్ధత, పాత్రికేయ ధర్మంపై ఆయన నడిచిన మార్గం, పత్రికా స్వాతంత్రంపై ఆయన పోరాటం, సామాజిక బాధ్యతను మోసే ఆలోచనాత్మక సంపాదకీయాలు, తన జీవితానుభవాలతో కదిలిన భావజాలం ఇవన్నీ కలిపి ఈ తెలుగువాడికి ఒక సంపదగా నిలిచాయి. 1935 ఆగస్టు 1న జన్మించిన ఆయన, తొంభయ్యవ ఏట అడుగుపెడుతున్న ఈ సందర్భం, తెలుగు సమాజానికి ఆనందదాయక ఘడియ. ఆయన జీవితాన్ని ఒక సందేశంగా, ఒక స్ఫూర్తిగా పరిగణిస్తూ ఈ ఘనతరమైన ఘట్టాన్ని పురస్కరించుకుని ఈ వ్యాసం.

ఉప్పలూరులో జన్మించిన అక్షర విప్లవకారుడు

కృష్ణా జిల్లాలోని ఉప్పలూరు గడ్డ మీద జన్మించిన ఎబికే (అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్) చిన్నతనం నుంచే భాషపై, జ్ఞానంపై ఆసక్తిని కలిగి ఉన్నారు. తండ్రిని చిన్నవయసులోనే కోల్పోయిన ఆయనను తల్లి చంద్రావతమ్మ బంగారుగా తీర్చిదిద్దింది. చిన్నప్పటి నుంచే చదువు పట్ల అతితీవ్ర ఆసక్తి కలిగిన ఎబికే, నాగపూర్ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎంఏ చదివేంత వరకు ఆ పయనాన్ని కొనసాగించారు. కాని, అకాడమిక్ దారిలో కాక, ప్రజల మధ్య నుంచి స్పందించే, స్పందింపజేసే రంగంగా పత్రికలు తనకు అనువని గ్రహించి పాఠశాల గడిపిన పుస్తకాలను పత్రికా వ్యాసాలుగా మలచడం ప్రారంభించారు. నాగ్‌పూర్‌లో ఉన్నప్పుడే పాత్రికేయుడిగా మరో అవతారమెత్తారు. అక్కడ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను వివరిస్తూ పత్రికారచన చేశారు. వాటిని విశాలాంధ్ర పత్రికకు పోస్టు చేసేవారు. విశాలాంధ్రలో అవి అచ్చాయక వాటిని చూసుకొని పాత్రికేయరంగంలో స్థిరపడాలని చదువును మధ్యలో వదిలేసి విజయవాడకు వచ్చేశారు.

పత్రికా రంగానికి తొలి అడుగులు

1958లో విజయవాడ 'విశాలాంధ్ర'లో సబ్ ఎడిటర్‌గా తన జర్నలిస్టిక్ జీవితాన్ని ప్రారంభించిన ఆయన, అప్పటి నుంచి తనను తాను ఎడిటోరియల్ దిశలో పెంపొందించుకున్నారు. విశాలాంధ్రలో పెరిగిన అనుభవం ఆయనకు బలమైన పునాది. అక్షరాలను ఆయుధంగా మార్చడంలో ఆయన ప్రత్యేకత ఆయన వచనాల్లోనే కాక, రచనా సౌందర్యంలోనూ కనిపిస్తుంది.

ఏబీకే తన జీవితంలో సుమారు 64 ఏళ్లకు పైగా జర్నలిజానికి అంకితమయ్యారు. తెలుగు పత్రికా రంగంలో "ఆంధ్రపత్రిక" నుండి "ఈనాడు", "వార్త", "ఉదయం", "ఆంధ్రజ్యోతి",ఆంధ్రభూమి దాకా ప్రతీ పెద్ద పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించిన ఏకైక వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా గుర్తింపుతెచ్చుకున్నారు. ప్రతీ పత్రిక ప్రారంభదశలో ఉండి దాని శైలికి గుణపాఠాలు నేర్పిన పాఠశాల ఏబికే.

సుప్రభాతం,మా భూమి వంటి వార పత్రికలకు కూడా ప్రారంభించి కొత్త నగిషీలను అద్దారు. ఏబీకే నుంచి పత్రిక వస్తుందంటే పాలక పక్షాలు కలవరపాటుకు గురయ్యేవి. సుప్రభాతం పత్రికను పాలకపక్షాలే మూయించేందుకు యత్నించాయంటే అతిశయోక్తి లేదు. అలాగే మాభూమి కూడా పాలక పక్ష వత్తిళ్లకు లోనై యాజమాన్యం పత్రికను నిలిపివేసింది.

పత్రికా ధర్మానికి చిత్తశుద్ధి

ఆయనలో పత్రికా విలువలు ఊపిరి తీసుకున్నట్టు. నిజాయితీకి నిలువెత్తిన నిదర్శనం. నెలకు లక్షల రూపాయల జీతం ఆశించి ఒప్పందాలకు తన గొంతు అమ్ముకోలేదు. ఒకే పత్రికలో పొదుపుగా పని చేస్తూ సామాన్యుడి కోసం నిలబడే వృత్తిగా జర్నలిజాన్ని గౌరవించారు. ఎన్నో కొత్త పత్రికలకు ఆయన సంపాదకత్వం ద్వారా శక్తి చేకూరింది. ఎడిటోరియల్ గళంగా ఆయన ఎంత స్పష్టత చూపారో, మనసులోనూ అంతే స్వచ్ఛత ఉన్న వ్యక్తి.

ఎబికే రచనలో కవిత్వపు మెరుపులు కనిపిస్తాయి. భాషలో సౌందర్యం, భావనల్లో ప్రగాఢత, గాంభీర్యంలో సముద్రం, సామాజిక ప్రశ్నలపై తీవ్రత ఇవన్నీ కలిపి ఒక సంపాదకీయంలోనే మిక్కిలి పఠనానుభూతిని అందిస్తాయి. ఆయన వాక్య నిర్మాణం గుండెలను తాకుతుంది. ఆయన 'సాహిత్య సంపాదకీయాలు' పాఠకుల గుండెలో నిలిచిపోయేలా ఉంటాయి. ఒక ఎడిటర్ అంటే కేవలం వార్తలు సరిచేసే వాడు కాదు. సమాజానికి దిశానిర్దేశం చెప్పే వాడిగా ఎలా ఉండాలో ఏబికే రూపకల్పన చేశారు.

భాషా పరిరక్షకుడిగా సామాజిక సేవా మార్గంలో..

2004-2009 మధ్యకాలంలో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పని చేసి, తెలుగు భాషను పరిపాలనా వ్యవస్థలో విస్తరించడంలో బడా కృషి చేశారు. తెలుగు భాషకు పాచీన హోదా సాధించడంలో ఆయన రచించిన నివేదికలు, కేంద్ర ప్రభుత్వంపై చూపించిన ఒత్తిడి ఫలించి, రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఒక్కరోజు ముందు కేంద్రం ఆ హోదాను ప్రకటించడంలో ఆయన పాత్రకు తెలుగు రాష్ట్రాలు ఘనంగా శిరోధార్యంగా పెట్టుకోవాలి. ఒకప్పుడు పాఠకులు ఏబీకే సారధ్యంలో పత్రిక వస్తుందంటే పత్రికను తెప్పించుకునేవారు. ఏజెంట్లు డిపాజిట్లు కట్టేవారు. పత్రికను సన్నేషన్‌గా నడపడం ఏబీకేకే సాధ్యపడింది.

విలువలతో జీవించిన మహామనిషి

ఎబికే జీవితానికి మరో విశేషం విలువల పట్ల రాజీ లేని ధీశాలి. కుటుంబ బంధాలకు భారం కావద్దనే భావనతో వృద్ధాశ్రమంలో నివసిస్తూ, "ఇది నా నిర్ణయం నేను ఎవరికీ భారం కాకూడదనే తపన" అని అంటారు. ఇవే ఆయన నిజాయితీకి సాక్ష్యాలు. సాక్షాత్తు సి. నారాయణ రెడ్డి "నిబద్ధాక్షరి"గా ఆయనను వర్ణించడం చిన్న విషయం కాదు. ఒకే వ్యక్తి - జర్నలిస్ట్, రచయిత, తత్వవేత్త, ఉద్యమకారుడు - అన్నీ కలిపిన మహోన్నత జీవితం.

సినారే,ఏబీకే కాసుబ్రహ్మానంద పార్కులో రోజూ వాకింగ్‌కు వెళ్తున్న సందర్భంలో ఇవాళ ఫలానా పత్రికకు రాజీనామా చేశానని నింపాదిగా చెప్పేవారని,మళ్లీ ఎందులో చేరుతావని అడిగితే.. అప్పటిదాకా నిరుద్యోగినేనని నవ్వుతూ చెప్పేవారని సినారే ఒకానొక సందర్భంలో చెప్పుకొచ్చారు.

ఉద్యమశీలి, మార్గదర్శి, జ్ఞానవేణువు

ఎబికే రచించిన పలు పుస్తకాలు జర్నలిజం పఠనార్థులకు మార్గదర్శక గ్రంథాలుగా నిలిచాయి. జర్నలిజం అంటే ఏమిటి? పాత్రికేయ ధర్మం అంటే ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానంగా ఆయన జీవితం ఒక పాఠశాల. ఆయన కార్మానాలో తయారైన కలాలే అనేక మంది జర్నలిస్టులుగా ఎదిగారు. ఆయన

చూపిన దిశలో అనేక గళాలు పలికాయి. ఆయన కలలే తమ జీవిత లక్ష్యాలుగా మలచుకున్న యువ జర్నలిస్టులు ఈరోజూ తమ రంగాన్ని నిర్మిస్తున్నారు.

గతం నుంచి నేటికి - అలుపెరగని పోరాటం

పత్రికా రంగం లోని నైతికత కోసం, ప్రజాపక్షపాత పాత్రికేయత కోసం ఆయన పోరాటం ముగియలేదు. తొంభయ్యేళ్ల వయసులోనూ ఆయన ఆలోచనల్లోనూ, విలువల్లోనూ, కలాలలోనూ అదే ఉత్సాహం ఉంది. దశాబ్దాలుగా తెలుగు మీడియాకు ఆయన చేసిన సేవ అంతులేని రుణంగా మారింది. ఈరోజు ఏ పత్రిక ప్రారంభించినా, దాని మార్గదర్శిగా ఎబికే గురుతే ముందు వస్తుంది. జర్నలిజాన్ని అన్వేషణగా, చైతన్యంగా మలచిన వ్యక్తి ఎబికే.

పక్షపాత ధోరణిలేని వ్యక్తిత్వం, ఆత్మీయతతో కలిసిపోయే స్వభావం, సమాజంపై బాధ్యతతో నడిచిన జీవితరేఖ - ఇవన్నీ కలిసినప్పుడు అది ఒక మనిషిలో గాక, ఒక ఉద్యమంలో పుట్టిన మార్గదర్శి అవుతాడు. ఆయన ఈరోజు వృద్ధాశ్రమంలో ఉన్నప్పటికీ, ఆయన భావనలు వేల మందిలో తిరుగుతున్నాయి. ఆయన చూపించిన మార్గం, విలువల పునాదులు నేటి జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలవాలి.

ఏ.బి.కె. ప్రసాద్‌కి తొంభయ్యవ పుట్టినరోజు సందర్భంగా మనసారా శతకోటి వందనాలు.

జీవితాన్ని అక్షరాల్లో తీర్చిదిద్దినవారు, పత్రికా విలువలకు పునాది వేసినవారు, తెలుగుని పరిరక్షించినవారు, సామాజిక చైతన్యానికి దిక్సూచి అయినవారు - అలాంటి మానవ మూర్తికి శతాయుష్కులై తెలుగునికి చిరకాలంగా ఆశీర్వదించాలి.

-షహనాజ్

కణిక ఆత్మీయ సమ్మేళనం

కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, జులై 27 ఆదివారం హైదరాబాద్ లోని డిఐఎంఎల్, డ్యాన్స్ క్రాస్ ఫిట్నెస్ స్టూడియోలో, కణిక ఆత్మీయ సమ్మేళనం, కవి సమ్మేళనం జరిగింది. సరిగ్గా ఉదయం 10 గంటలకు సభ ప్రాంగణంలోకి కవులు కళాకారులు, కవయిత్రులు, అక్కడికి చేరుకొని ఉన్నారు.కణిక సంస్థ అధ్యక్షురాలు కులకర్ణి రమాదేవి, నన్ను ఆప్యాయంగా పలకరించి నాకు స్వాగతం పలికింది. కణిక ఆత్మీయ కలయిక, కవి సమ్మేళనానికి మొదటగా 30 మంది ఉన్నారు. మెల్ల మెల్లగా ఒక్కొక్కరు, కణిక సభ్యులు కవులు కళాకారులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కవులు కళాకారులు సాహిత్యవేతలు సుమారు 100 మంది తరలివచ్చారు. సభ సరిగ్గా ఉదయం 10:45 కు కణిక అధ్యక్షురాలు కులకర్ణి రమాదేవి, ఇక్కడ ముఖ్య విశేషం ఏమిటంటే అందరూ సమానులే, ముఖ్య అతిథి అంటూ ఎవరూ లేరు,కార్యవర్గ సభ్యులు విజయ, సత్య నీలిమ, పోర్ల వేణుగోపాల్, వరలక్ష్మి, సుధా, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, గిరిజారాణి, మంగు కృష్ణ కుమారి, శ్రీనివాస చారి, భరద్వాజ్, మొదటి ఆవృతంలో కవి స్పందన భాగంగా, కణిక సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఒక్కొక్కరు వారి మాటల్లో మాట్లాడారు. తర్వాత కణిక అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ..కణిక సంస్థ అంటే కేవలం సాహిత్యమే కాకుండా సమాజ సేవలో కూడా తన పాత్ర వహిస్తుందని తెలిపారు. కణిక సంస్థ నుండి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తుందని తెలిపారు. కణిక సంస్థ చేస్తున్న సాహిత్య సేవల గురించి, కార్యక్రమాల గురించి తన మాటల్లో తెలిపింది. తరువాత కార్యవర్గ సభ్యులకు, ఆత్మీయంగా గౌరవంగా మంచి మెమోంట్, శాలువా, పూలదండలతో గౌరవించింది. మహిళలకు హిందూ సాంప్రదాయంలో చీరలు పెట్టి, సన్మానించారు. తర్వాత చిన్న కవులను కళాకారులు కూడా అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు.

కణిక సంస్థ నుండి వచ్చిన కవులు కళాకారులను, ఆటపాటలతో ఆత్మీయ కలయిక, కణిక ఆత్మీయ సమ్మేళనం కవి సమ్మేళనం సందర్భంగా ఆదివారం ఆనందంగా గడిపారు.

లిసాహిత్య, సమాజ సేవలో కణిక సంస్థ

సాహిత్యరంగానికి తన వంతు ఏదైనా చేయాలనే ధృడ సంకల్పాన్ని సాకారం చేస్తు 2019 సంవత్సరం మార్చి 24వ తేదీన కేవలం 20 మంది సభ్యులతో వినీల విజయదుర్గ గారు అదనపు అడ్మిన్ గా ప్రారంభం అయింది ఈ కణిక సాహిత్య, సామాజిక సేవ, విద్యారంగ వేదిక అనే సంస్థ. ప్రస్తుతం ఈ సంస్థ కార్యవర్గంను

ఈ సంస్థ వాట్సాప్ సమూహం

మొదలు పెట్టిన నాటినుండి రోజుకొక అంశం ఇస్తూ కవుల చేత రాయిస్తూ మధ్యమధ్యలో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించడమే గాక ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు కూడా అందిస్తుంది. కరోనా కారణంగా పాఠశాలలు మూతబడితే పాఠశాలలో పనిచేసే ఆయమ్మకు నెలకు సరిపడా సరుకుల కొరకు ఒక దుకాణం మాట్లాడి వారికి ఒక సంవత్సరం పాటు అందించి ఒక కుటుంబాన్ని ఆదుకుంది. మన కణిక సంస్థ అధ్యక్షురాలు రమాదేవి కులకర్ణి కరోనా కాలంలో షూటింగ్ లు లేక ఇబ్బంది పడేటి బుల్లితెరలో పనిచేసే వారికి కూడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు కణిక సభ్యులు. ఘట్ కేసర్ రోడ్డుపై వలసలకు వచ్చి కరోనాకాలంలో తిరిగి ఊరికి వెళ్ళేవారు రహదారుల వెంట నడుచుకుంటూ వెళ్ళేవారికి భోజనం, నీరు ఏర్పాటు చేశారు. ఉప్పల్ లో వాన నీరు ఇళ్ల లోకి వచ్చినప్పుడు కూడా తను బయటికి రాలేని పరిస్థితి ఉన్నా కూడా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం వ్యక్తికి, సంస్థకు కూడా గర్వకారణమే.

ఈ సంస్థ ఆన్లైన్ లో వాట్సప్ వేదికగా రమాదేవి కులకర్ణి సారధ్యంలో ప్రారంభమైనప్పటి నుండి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతోంది.

ప్రతిరోజూ వినూత్నమైన ప్రక్రియల ద్వారా సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ... వివిధ పోటీలు నిర్వహిస్తోంది కణిక! అలాగే అందరికన్నా మొదట వంద కవితలు పూర్తి అయినవారికి రూ.500/- బహుమానంగా పూర్వం అందించారు. ఆ పై వంద పూర్తి చేసిన 20 మందికి, ప్రతిరోజూ టాస్కో ఉత్తమంగా నిలిచిన వారికి అభినందనపత్రాలు కూడా అందిస్తున్నారు. ఎందరో సాహితీ ద్రష్టలతో, మార్గదర్శుల ఆశీస్సులు, అందండలతో సాగుతోంది. 2021 లో ఆన్లైన్ లో మొదటి వార్షికోత్సవం జరుపుకుంది కణిక.ప్రతి రోజు ఒక అంశాన్నిచ్చి కవితలు వ్రాయించి పురస్కారాన్ని ఇస్తుంది కణిక సంస్థ. ప్రత్యేకమైన రోజులలో.. వివిధ పోటీలు నిర్వహిస్తోంది. యువ చేతన ద్వారా సేవా కార్యక్రమాలు కూడా చేపడుతోంది. కనుక నిర్వహిస్తున్న పోటీల శీర్షికలు చాలా బాగుంటాయని పలువురు ప్రశంసిస్తున్నారు.

బుధవారం బాద్షా, రవివారం రాగ కణిక, సోమవారం కవితాంజలి, మంగళవారం మగువా ఓ మగువా, శుక్రవారం మినీ కవిత, శనివారం చిత్ర కవిత ఇలా చక్కని శీర్షికలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంది కణిక.శ్రీ బైస దేవదాస్ గారి ప్రోత్సాహంతో బుధవారం బాద్షా అనే శీర్షికతో నిర్వహిస్తున్న కవిత పోటీల విజేతల ఫలితాలు నేటి నిజం పత్రికలో ప్రచురితమవుతున్నాయి. రవివారం రాగ కణిక ఫలితాలు తరుణిలో ప్రచురితమాయ్యాయి. ఇప్పుడు ఇంకా కొంగొత్త ప్రయోగాలతో.. ముందుకు సాగుతోంది కణిక.మదర్స్ డే సందర్భంగా "అమ్మా నీకు వందనం" అనే కార్యక్రమం చేయడం జరిగింది.శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక తేజ, ఐనంపూడి శ్రీ లక్ష్మీ , ప్రత్తిపాక మోహన్ గార్లు వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి వన్నె తీసుకొచ్చారు.మాతృభాషా దినోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, కాళోజి, గురజాడ, అలిశెట్టి ప్రభాకర్ జయంతి ఇలాంటి వివిధ కార్యక్రమాలలో కవితా అంశాలు, వ్యాసరచనల మీద పోటీలు నిర్వహించి శ్రీ ఏనుగు నరసింహారెడ్డి గారు, ప్రతిపాక మోహన్ గారు, బైసా దేవదాస్ గారు నందిని సిద్ధారెడ్డి గారు వంటి ప్రముఖుల చేతుల మీదుగా వీళ్ళకు సన్మాన పత్రాలను, నగదు బహుమతులను అందజేయడం జరిగింది.కణిక అనే అంతర్జాల వేదిక ద్వారా సాహిత్యానికి కొంత ఉదతా భక్తిగా సేవలను అందిస్తూ.... దాంట్లో భాగంగానే కణిక స్ఫూర్తి ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా మోటివేషనల్ టాక్స్ ప్రెజెంట్ చేయిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది స్టూడెంట్స్, హోమ్ మేకర్స్,ఎంప్లాయిస్‌మాలో ఒక ధైర్యం వచ్చింది అని చెబుతున్నారు. "మాటే మంత్రం! సరైన మాట ద్వారా కొంత ఓదార్పును, ధైర్యాన్ని, చైతన్యాన్ని తీసుకురాగలుగు తున్నానని సంతృప్తి నాకుంది" అని అధ్యక్షురాలు రమాదేవి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొందరి పెదవుల మీదైనా చిరునవ్వుగా మిగిలిపోవాలి అన్నది నా ఆశయం అంటారావిడ.

-దేవులపల్లి రమేశ్,
సిద్దిపేట,నంగునూర్,
9963701294

ఆంజనేయుడికి ఆకుపూజ ఎందుకు చేస్తారు

భక్తి

ఆంజనేయుడు జ్యోతి స్వరూపుడు. ఆయనను పూజిస్తే కష్టాలు, అవరోధాలు తొలగిపోతాయని, ముఖ్యంగా ఏలినాటి శని ప్రభావం తగ్గుతుందని నమ్మకం ఉంది. అందుకే ప్రతి మంగళవారం, శనివారం ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. హనుమంతుడికి ఎంతో ఇష్టమైన తమలపాకులతో పూజ చేసి, మాలవేసి అలంకరిస్తే మనోభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం. ఆయనకు తమలపాకులతో పూజ ఎందుకు చేస్తారో తెలిపే కథలు కొన్ని ఉన్నాయి.ఒక కథ ప్రకారం... రావణుడు మాయలేడిని పంపి సీతమ్మను అపహరించడంతో... శ్రీరాముడు ఆమె కోసం అన్వేషణ ప్రారంభించాడు. ఆ అన్వేషణలో సాయపడిన ఆంజనేయుడు నూరు యోజనాల నిడివి ఉన్న సముద్రాన్ని దాటి... లంకలోని అశోకవనాన్ని చేరుకున్నాడు. సీతమ్మను దర్శించిన తరువాత... ఆ సంగతి శ్రీరాముడికి చెప్పాలని బయలుదేరాడు. అప్పుడు సీతమ్మ ఆయనను ఆశీర్వదించాలనుకుంది. ఆ వనంలోని పువ్వులు చేతికి అందకపోవడంతో... అందుబాటులో ఉన్న తమలపాకును కోసి, దాన్ని ఆంజనేయుడి తలపై ఉంచి దీవించింది. అందుకే ఆయనకు తమలపాకు ప్రీతిపాత్రమైందని చెబుతారు. సీతమ్మ దగ్గర సెలవు తీసుకొని బయలుదేరిన ఆంజనేయుడు... ఆకాశమార్గంలో పయనిస్తూ హూంకరించాడు. అది విన్న వానరులకు... ఆయన సీతమ్మ జాడ తెలుసుకొనే వస్తున్నాడని అర్థమైంది. ఆయన రాగానే వారు తమలపాకు తీగలతో సత్కరించారు. దానికి హనుమంతుడు ఆనందంతో ఉప్పొంగిపోయాడు. కాబట్టి తమలపాకు మాల వేస్తే స్వామి పరమానందం చెంది, దీవెనలు పుష్కలంగా అందిస్తాడని ప్రజల నమ్మకం.మరో కథనం ప్రకారం... ఒకసారి సీతమ్మతల్లి అందిస్తున్న తమలపాకు చిలకలను శ్రీరాముడు సేవిస్తున్నాడు. అప్పుడు అక్కడికి వచ్చిన ఆంజనేయుడు "స్వామీ! ఏమిటది? మీ నోరు అంత ఎర్రగా ఎందుకయ్యింది?" అని అడిగాడు. "తమలపాకులు తింటే నోరు ఎర్రగా అవుతుంది. అంతేకాదు, ఇది ఆరోగ్యానికి చాలామంచిది" అని చెప్పాడు శ్రీరాముడు. వెంటనే ఆంజనేయుడు అక్కడి నుంచి వెళ్ళి... తన శరీరమంతా తమలపాకులు కట్టుకొని, నర్తిస్తూ ఆనందించాడు. అప్పటి నుంచి ఆయన ఎక్కువగా తమలపాకు తోటల్లో, అరటి తోటల్లో విహరిస్తాడని ప్రతీతి. ఆంజనేయుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి తమలపాకులు ఆయనకు శాంతిని ఇస్తాయి. అలాగే తమలపాకులకు మరోపేరు నాగవల్లీ దళాలు. తమలపాకులతో స్వామిని పూజించి, సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణ చేయడం వల్ల, స్వామికి తమలపాకుల హారాన్ని అల

ఎస్ఎస్సీ పరీక్ష నిర్వహణలో లోపాలు.. విద్యార్థుల నిరసన

న్యూఢిల్లీ-నవభూమి: ఎస్ఎస్సీ పరీక్ష నిర్వహణలో లోపాలపై విద్యార్థులు నిరసన తెలిపారు. సర్వర్ క్రాష్ వంటి సాంకేతిక సమస్యల వల్ల పలు కేంద్రాల్లో ఆన్‌లైన్ ఎగ్జామ్ క్యాన్సిల్ అయ్యిందని పలువురు అభ్యర్థులు ఆరోపించారు. ఎస్ఎస్సీ సెలక్షన్ పోస్ట్ ఫేజ్ 13 రిక్రూట్‌మెంట్ టెస్ట్ జూలై 24న ప్రారంభమై ఆగస్ట్ 1న ముగిసింది. అయితే దేశ వ్యాప్తంగా పలు పరీక్షా కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు, ఇబ్బందులు తలెత్తాయి. సర్వర్ క్రాష్ కావడం వల్ల ఆన్‌లైన్ ఎగ్జామ్ మధ్యలో రద్దైంది. కంపూటర్లు మోరాయించడం, మౌస్‌లు పనిచేయకపోవడం వంటి ఇబ్బందులను అభ్యర్థులు ఎద్దుర్కొన్నారు.కాగా, కొందరు అభ్యర్థులను 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు పంపారు. అక్కడ కూడా సాంకేతిక సమస్యల వల్ల ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌ను రద్దు చేశారు. కొన్ని సెంటర్స్ వద్ద ఆందోళన చేసిన వారిపైకి బౌన్సర్లను ఉసిగొల్పినట్లు అభ్యర్థులు విమర్శించారు. మూడు లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష కోసం రిజిస్టర్ చేసుకోగా 55,000 మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సమస్యల గురించి ఎస్ఎస్సీకి ఫిర్యాదు చేసినట్లు అభ్యర్థులు తెలిపారు.మరోవైపు ఎస్ఎస్సీ సెలక్షన్ పోస్ట్ ఫేజ్ 13 రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లో నిర్వహణ లోపాలపై చలో ఢిల్లీకి విద్యార్థులు పిలుపునిచ్చారు. జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న తమపైకి పోలీసులు బలప్రయోగం చేశారని విద్యార్థులు ఆరోపించారు.కాగా, బ్లాక్‌లిస్ట్ చేసిన కంపెనీకి ఎగ్జామ్ నిర్వహణ టెండర్‌ను ప్రభుత్వం ఇచ్చిందని విమర్శించారు. తమ భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలను ఇలాంటి సంస్థకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు.. సోమవారానికి వాయిదా

న్యూదిల్లీ-నవభూమి:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.

మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యెన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు %-% 2024 ఉన్నాయి.

జీతం రూ.15 వేలే.. 24 ఇండ్లు, 40 ఎకరాల వ్యవసాయ భూమి..

సోదాల్లో బయటపడ్డ మాజీ క్లర్క్ బాగోతం



కొప్పల్-నవభూమి: కర్ణాటకలో భారీ అవినీతి తిమింగలం అధికారులకు చిక్కింది. రాష్ట్రంలోని కొప్పల్ జిల్లాలో కర్ణాటక గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లిమిటెడ్‌లో క్లర్క్‌గా పనిచేసిన వ్యక్తిపై లోకాయుక్త దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి.లోకాయుక్త అధికారుల ప్రకారం.. కలకప్ప నిడగుండి కొప్పల్ జిల్లాలోని కర్ణాటక గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లిమిటెడ్ లో గుమాస్తాగా పనిచేశారు. ఆ సమయంలో రూ.15 వేల జీతం తీసుకునే అతడు.. భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ కేఆర్ఐడీఎల్ ఇంజినీర్ చిన్చోల్కర్‌తో కలిసి నిడగుండి నకిలీ పత్రాలు, బిల్లులు సృష్టించి రూ.75 కోట్లకు పైగా దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో లోకాయుక్తా దాడులు నిర్వహించింది.ఈ దాడుల్లో దాదాపు రూ.30 కోట్లకు పైగా విలువైన ఆస్తులు బయటపడ్డాయి. దాదాపు 24 ఇళ్లు, 40 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులు నిడగుండి, ఆతని భార్య, సోదరుడి పేర్లతో ఉన్నట్లు తేలింది. అంతేకాదు, ఆయన నివాసం నుంచి 350 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.5 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు వాహనాలను (రెండు కార్లు, రెండు బైక్‌లు) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిడగుండిని అదుపులోకి తీసుకున్న లోకాయుక్త అధికారులు విచారణ చేస్తున్నారు.

గుజరాత్‌లో టూర్ చేసిన ఒమర్ అబ్దుల్లా..

జమ్మూకశ్మీర్ సీఎంపై ప్రధాని మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ-నవభూమి: జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు అబ్దుల్లా. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్పిరేషన్‌గా నిలుస్తుందన్నారు.జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

హైకోర్టు న్యాయమూర్తుల్లో ఓబీసీలు 12.5శాతం..మంది

న్యూఢిల్లీ-నవభూమి: దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టుల్లో 2018 నుంచి ఈ ఏడాది జూలై వరకు న్యాయమూర్తులుగా నియమితులైన 743 మందిలో 93 మంది ఓబీసీలు (12.5 శాతం), 23 మంది ఎస్సీలు (3 శాతం), 17 మంది ఎస్టీలు (2.2 శాతం) ఉన్నారని కేంద్రం తెలిపింది. అలాగే 105 మంది (14 శాతం) మహిళా న్యాయమూర్తులు ఉన్నారని వెల్లడించింది. గురువారం రాజ్యసభలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉన్నత న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యంపై టీడీపీ ఎంపీ బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆలిండియా జ్యుడిషియల్ సర్వీస్ (ఏఐజేఎస)ను ప్రవేశపెట్టే విషయమై రాష్ట్రాలు, హైకోర్టుల మధ్య విభేదాలున్న కారణంగా ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇక తెలంగాణ హైకోర్టులో 16 న్యాయమూర్తుల పదవులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 9 న్యాయమూర్తుల పదవులు ఖాళీగా ఉన్నాయని మరో సభ్యుడు వివేక్ కే ఠంకా అడిగిన ప్రశ్నకు అర్జున్ రామ్‌మేఘ్వాల్ బదులిచ్చారు.

భారత్‌లో బతుకు దండగ అంటారా? .ఈ అమెరికన్ కోడలి ఆవేదన వింటే షాకవుతారు!



న్యూదిల్లీ-నవభూమి:అమెరికా నుంచి వచ్చి దాదాపు ఇరవై ఏళ్లుగా మన దేశాన్ని ఇల్లుగా చేసుకుని బ్రతుకుతున్న ఒక అమ్మాయి ఉంది. ఆమె పేరు జెస్సికా. ఈ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో షేర్ చేసి తెగ వైరల్ అయింది. ఏంటంటే, మన ఇండియన్ అబ్బాయిలను పెళ్లి చేసుకున్న తెల్ల అమ్మాయిలు ఎలా వివక్ష ఎదుర్కొంటున్నారు, వాళ్లని చూసి ఏమంటున్నారు.. అనే విషయాలపై ఆమె ఆ వీడియోలో వెల్లడించింది.. అదంతా వింటే గుండె తరుక్కుపోద్ది మామా. జెస్సికా చెప్పినట్టు, తమలాంటి వాళ్లపై ఎలాంటి దారుణమైన, అర్థం లేని మాటలు విసురుతారో చెప్పింది. అది చూసి నెటిజన్లు కూడా చలించిపోతున్నారు..ఆ వీడియోలో జెస్సికా ఏదో ఓ రద్దీగా ఉండే ఇండియన్ బజార్‌లో మామూలుగా నడుచుకుంటూ వెళ్తుంది. వీడియోలో ప్రశాంతంగా ఉన్నా, బయట తనపై విసురుతున్న మాటలు మాత్రం చాలా దారుణంగా ఉంటాయని ఆమె చెప్పింది. కొందరైతే, 'నీ భర్త గ్రీన్ కార్డు కోసమే నిన్ను పెళ్లి చేసుకున్నాడు' అని అంటారు. ఇంకొందరు, "ఇండియాకు వచ్చి నీ జీవితాన్ని నాశనం చేసుకున్నావు" అంటారు. "నీ పిల్లలకు నీలా తెల్ల చర్మం రాలేదని వాళ్లు దురదృష్టవంతులు" అని కూడా వ్యాఖ్యానించారట. తన భర్త నల్లగా ఉన్నాడని జాలి పడిన వాళ్లు కూడా ఉన్నారని జెస్సికా చెప్పింది. ఇవన్నీ కేవలం తనకు తరచుగా ఎదురయ్యే జాత్యంహకర, వివక్ష వేదింపులని, అలాగే ఈ పశ్చిమా దేశాల ఐడెంటిటీలో చిన్న భాగం మాత్రమే అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.జెస్సికా పెట్టిన ఈ రీల్ క్షణాల్లో వైరల్ అయింది. 2.10 లక్షల పైగా వ్యూస్‌తో దూసుకుపోయింది. ఈ వీడియో కింద కామెంట్ల వరద పారింది. చాలా మంది తమకూ ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయని, లేదంటే ఇలాంటి వివక్ష ఇంకా ఎంత లోతుగా పాతుకుపోయిందో చూసి బాధ పడ్డారని చెప్పారు.పలువురు నెటిజన్లు తమ బాధలను పంచుకున్నారు. ఒకరు, "అంతర్-జాతి వివాహం చేసుకున్న జంటలపై ఎక్కువగా 'గ్రీన్ కార్డ్ కోసమే పెళ్లి' అనే నింద వేస్తారు" అని చెప్పారు. ఇంకొకరు, "జనాలకు ఇంత దారుణంగా అంచనాలు ఎలా వేస్తారు?" అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, తమకూ ఇలాంటి విమర్శలే ఎదురయ్యాయని పంచుకున్నారు. మరికొందరు, ఇష్టం వచ్చినట్టు మాట్లాడటంతో పాటు, మిశ్రమ జాతి కుటుంబాల్లో పిల్లల చర్మం తెల్లగా ఉంటే, వారి అందం పట్ల విపరీతమైన ఆకర్షణ చూపిస్తారని చెప్పారు.ఈ రకమైన తీర్పులు, స్టీరియోటైప్‌లు ఇండియాలోనే కాదు, పశ్చిమ దేశాలు కాని చాలా చోట్ల ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల్లోనూ ఉన్నాయని చాలా మంది పంచుకున్నారు. అంటే ఇది కేవలం ఒక చోట ఉన్న సమస్య కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉందని అర్థమవుతోంది. ఇంత నెగెటివిటీ ఉన్నా, కొంతమంది ఫాలోవర్స్ మాత్రం జెస్సికాకు మద్దతుగా నిలిచారు. ఇలాంటి చెడు అనుభవాలను కూడా ఇతరులకు పాఠాలుగా మార్చమని, ఇటువంటి పరిస్థితిలో ఉన్నవారికి ధైర్యం చెప్పమని ఆమెను ప్రోత్సహించారు.జెస్సికా సోషల్ మీడియాలోనే కాదు, మంచి పనులు కూడా చేస్తుంది. ఆమె 'లెర్న్ హిందీ విత్ మి' అనే పాడ్‌కాస్ట్ ద్వారా, 'లెర్న్ హిందీ ఎనీవేర్' అనే ఆన్‌లైన్ యాప్ ద్వారా హిందీ నేర్పిస్తుంది. దీని వల్ల చాలా మంది హిందీ నేర్చుకుంటూ, మన భారతీయ సంస్కృతిని మరింత లోతుగా అర్థం చేసుకుంటున్నారు. జెస్సికా ఒక భారతీయుడ్ని పెళ్లి చేసుకుని, ఒక కొడుకు, ఒక కూతురుతో సంతోషంగా ఇక్కడ జీవిస్తోంది. ఇది ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

పత్రాలు లేక, పన్నులు కట్టకుండా వాహనాన్ని రోడ్డుపైకి తీశాడు..

రూ.10 లక్షల జరిమానా పాలయ్యాడు!

న్యూదిల్లీ-నవభూమి:నిబంధనలను పాటించని వాహన యజమానులపై ఒడిశాలోని రవాణా శాఖ ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా రోడ్డు పన్నులు, ఇతర జరిమానాలు సకాలంలో చెల్లించని ఒక ప్రైవేట్ బస్సు యజమానిపై కటక్ ఆర్‌టీఓ ఏకంగా దాదాపు రూ.10 లక్షల భారీ జరిమానా విధించింది. ఈ భారీ జరిమానా మొత్తం చూసి వాహనదారులు, బస్సు యజమానుల్లో కలకలం రేగుతోంది. ఇది ఒక సాధారణ జరిమానా కాదని, నిబంధనలను ఉల్లంఘిస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చెప్పడానికి ఒక ఉదాహరణ అని అధికారులు స్పష్టం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన ఓ బస్సు యజమాని రోడ్డు పన్నులు, ఇతర జరిమానాలు చెల్లించాల్సిందిగా కటక్ ఆర్‌టీఓ నుంచి పదేపదే నోటీసులు అందుకున్నాడు. అయితే ఆయన ఈ నోటీసులకు ఏ మాత్రం స్పందించలేదు. దీంతో ఆర్‌టీఓ అధికారులు తనిఖీ చేసి.. ఆ బస్సును స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ బస్సును తీసుకెళ్లేందుకు బుధవారం రోజు సదరు డ్రైవర్ ఆర్టీఓ ఆఫీసుకు వచ్చాడు. ఈక్రమంలోనే బస్సు పత్రాలు సరిగా లేవని అధికారులు గుర్తించారు. పర్మిట్ సహా ఇతర ముఖ్యమైన పత్రాలు గడువు తీరిపోయి ఉండటం లేదా సరిగా లేకపోవడం వల్ల అదనపు జరిమానాలు విధించారు. ఇలా మొత్తం రూ. 9,92,756 జరిమానాలో రోడ్డు పన్ను బకాయిలు, వాటిని చెల్లించనందుకు పెనాల్టీలు, బస్సు ఫిట్‌నెస్, పర్మిట్‌లకు సంబంధించిన ఛార్జీలు ఉన్నాయి.అయితే బుధవారం రోజే సదరు డ్రైవర్ ఆర్‌టీఓ కార్యాలయంలో జరిమానా మొత్తాన్ని పూర్తిగా చెల్లించి తన బస్సును తిరిగి తీసుకున్నాడు. ఆయన చాలా కాలంగా రోడ్డు పన్ను చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. గడువులోగా పన్నులు చెల్లించకపోవడం వల్ల పెనాల్టీలు పెరిగి, అసలు మొత్తానికి అదనంగా లక్షల రూపాయల జరిమానా పేరుకుపోయింది. పదే పదే నోటీసులు పంపినా యజమాని నుంచి ఎలాంటి స్పందన రాలేదని అధికారులు తెలిపారు. జరిమానా చెల్లించిన తర్వాత కూడా అతడు దీని గురించి ఏమీ మాట్లాడలేదన్నారు. డబ్బులు చెల్లించి వెంటనే బస్సు తీసుకుని వెళ్లిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

వన్-టైమ్ సెటిల్‌మెంట్ పథకం రూపొందించేందుకు ఏర్పాట్లు..ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఇటీవల మరొక బస్సు యజమాని కూడా సకాలంలో పన్నులు చెల్లించనందుకు రూ.5 లక్షల జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఇలాంటి కేసుల సంఖ్య పెరుగుతుండటంతో.. వాహనదారులు పన్నులు, జరిమానాలను సకాలంలో చెల్లించేలా ప్రోత్సహించడానికి ఆర్‌టీఓ ఇప్పుడు ఒక వన్-టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని రూపొందించాలని యోచిస్తోంది. ఈ పథకం వల్ల వాహనదారులు సులభంగా తమ బకాయిలను చెల్లించే అవకాశం లభించవచ్చని ఆర్‌టీఓ ఆశిస్తోంది.

నాలుగు జిల్లాలు.. ఐదు ఆస్పత్రులు.. 180 కిలోమీటర్లు తిప్పారు..

ఉత్తరాఖండ్-నవభూమి: ఉత్తరాఖండ్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యా నికి ఏడాది చిన్నారి బలయ్యాడు. డీహైడ్రేషన్ కు గురైన ఓ చిన్నారికి సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయాడు. వైద్యం కోసం చిన్నారి తల్లి రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో 180 కిలోమీటర్ల పరిధిలోని ఐదు ఆసుపత్రులకు తిరిగినా ఫలితం లేకపోయింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామి స్పందించారు. ఈ మేరకు దర్యాప్తునకు ఆదేశించారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల మేరకు.. ఆర్మీ అధికారి అయిన దినేష్ చంద్ర జోషీ ఏడాది కుమారుడు శివాంష్ జోషీ జులై 10న విపరీతంగా వాంతులు చేసుకోవడంతో తల్లిపాలు ఇవ్వడానికి సాధ్యం కాలేదు. దీంతో చిన్నారి డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. ఆ సమయంలో దినేష్ డ్యూటీ నిమిత్తం జమ్ము కశ్మీర్‌లో ఉన్నారు. చేసేదేమీ లేక తల్లి చిన్నారిని తొలుత చమోలిలోని గ్వాల్దామ్‌లో గల పీహెచ్‌సీకి తీసుకెళ్లింది. అయితే, అక్కడ పిల్లల వైద్యుడు లేకపోవడంతో చిన్నారిని 22 కిలోమీట్ల దూరంలో ఉన్న బాగేశ్వర్‌లోని బైజ్‌నాథ్‌లోగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లాల్సిందిగా అక్కడి వైద్యులు సూచించారు.వైద్యుల సూచన మేరకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అయితే, అక్కడ అత్యవసర వార్డులో డ్యూటీలో ఉన్న వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డాక్టర్ మొబైల్ ఫోన్‌లో బిజీగా ఉన్నాడని బాధిత కుటుంబం ఆరోపించింది. డాక్టర్ గానీ ఇతర సిబ్బంది గానీ మర్యాదగా మాట్లాడలేదని తెలిపింది. వైద్యులు చూడకపోగా అల్మోరాకు రిఫర్ చేశారని వాపోయారు. తీరా అక్కడికి వెళ్లాక బిడ్డ మెదడులో రక్త ప్రవాహ అవరోధంతో బాధపడుతున్నాడని పిల్లల వైద్యుడు తెలిపినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఐసీయూ యూనిట్ లేకపోవడంతో చిన్నారిని వెంటనే ఉన్నత కేంద్రానికి తీసువెళ్లాలని వైద్యుడు సూచించినట్లు చెప్పారు.'రాత్రి 7 గంటలకు అంబులెన్స్ కోసం ఫోన్ చేస్తే స్పందించలేదు. జిల్లా మెజిస్ట్రేట్‌కు ఫోన్‌చేసి సాయం కోరిన తర్వాత అత్యవసర సేవా వాహనం రెండున్నర గంటలు ఆలస్యంగా వచ్చింది. చివరికి రాత్రి 9:30 గంటలకు నాలుగో ఆస్పత్రి అయిన అల్మోరా మెడికల్ కాజేజీకి తీసుకెళ్లాం. అక్కడ బాబుకు చికిత్స అందించారు. కానీ మళ్లీ నైనిటాల్‌లోని హల్ద్వానీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. జులై 12న హల్ద్వానీలో వైద్యులు బాబుని వెంటిలేటర్‌పై ఉంచారు. నాలుగు రోజుల తర్వాత జులై 16న నా కొడుకు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు' అంటూ ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. వైద్యుల నిర్లక్ష్యం, సరైన వైద్యసదుపాయాలు లేకపోవడంతో నాబిడ్డను కోల్పోయాను అంటూ వాపోయింది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామీ తీవ్రంగా స్పందించారు. దురదృష్ట ఘటనగా అభివర్ణిస్తూ.. విచారణకు ఆదేశించారు.

అత్యాచారం కేసులో దోషిగా ప్రజ్వల్ రేవణ్ణ.. కోర్టు సంచలన తీర్పు

న్యూదిల్లీ-నవభూమి:లైంగిక వేధింపులు, అత్యాచారం కసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి హెచ్‌డీ దేవెగౌడ మనవడు, జేడీఎస్ యువ నేత ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. రేవణ్ణ ఇంట్లో సహాయకురాలిగా పనిచేసిన వారి బంధువైన మహిళపై అత్యాచారం కేసులో ఆయనను దోషిగా తేల్చింది. . ఎంపీల/ఎంఎల్ఏల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానం రేవణ్ణకు శనివారం శిక్షను ఖరారు చేయనుంది. ఈ కేసులో విచారణ ముగియడంతో కొంత స్పష్టత అవసరం ఉందని పేర్కొంటూ జులై 30న తీర్పును వాయిదా వేసింది. శుక్రవారం (ఆగస్టు 1న) తీర్పును వెలువరించింది.గతేడాది పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దోపిడీలు, దారుణాలు వెలుగులోకి రాగా.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ చివరి వారంలో తన దురాగతాలు వెలుగులోకి రావడానికి రెండు రోజుల ముందే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. తీవ్ర ప్రయత్నాలు అనంతరం రెండు నెలల తర్వాత స్వదేశానికి తిరిగివచ్చిన ప్రజ్వల్‌ను బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలోనే అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన జైలులో ఉన్నారు.బాధితురాలు ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీకి స్వయానా మేనత్త కుమార్తె. కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వంలో రేవణ్ణ మంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు పాల కేంద్రంలో పని ఇప్పించారు. ఆ తర్వాత బీసీఎం హాస్టల్‌లో వంట మనిషిగా.. 2015లో ఆమెను వారి ఇంట్లో పనికి చేర్పించారు. ఆ ఇంటిలో పనికి చేరిన నాలుగు నెలల తర్వాత నుంచి ప్రజ్వల్ ఆమె లైంగిక దోపిడీకి పాల్పడుతూ వచ్చాడు. పండ్లు ఇచ్చే వంకతో స్టోరూమ్‌కు పిలిచి వేధించేవాడని, వంట గదిలో ఉన్నప్పుడు అసభ్యంగా తాకేవాడని బాధితురాలు వాంగ్మూలం ఇచ్చింది. ఒంటికి నలుగు, నూనె పెట్టి స్నానం చేయించాలని బాత్‌రూమ్‌కి తీసుకువెళ్లి లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడని ఆక్రోశించింది. విచారణలో ఇవన్నీ నిజమేన తేలడంతో ప్రజ్వల్‌ను కోర్టు దోషిగా నిర్ధారించింది.వఇక, ప్రజ్వల్ లైంగిక దౌర్జన్యాలకు బలైపోయిన వారిలో మైనర్లు కూడా ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల్లో మైనర్లు నుంచి 50 ఏళ్లు పైబడి మహిళలు ఉన్నారనే ప్రధాన ఆరోపణ. జేడీఎస్ నేతపై ఫిర్యాదు చేసిన బాధితురాలు.. తన కుమార్తెకు వీడియో కాల్ చేసి అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపించారు. లైంగిక దాడులకు పాల్పడి.. వీడియోలు తీసి వాటి సాయంతో బాధితులను బెదిరించినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజ్వల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోల్లో మహిళల ముఖాలు స్పష్టంగా కనిపించాయని పోలీసులు తెలిపారు

యూపీలో మత మార్పిళ్ల కోసం చెన్నై నుంచి నగదు

చెన్నై-నవభూమి: ఉత్తరప్రదేశ్‌లో గ్రామీణ ప్రజలను మతం మార్పించేందుకు తమిళనాడులోని చెన్నై నుంచి భారీగా నగదు పంపినట్లు ఆ రాష్ట్ర పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. యూపీలోని లఖింపూర్ ఖేరీ ప్రాంతంలో కుగ్రామాలకు చెందిన నిరుపేదలను బలవంతంగా క్రైస్తవ మతంలోకి మా ర్చారనే ఆరోపణలపై మతపెద్ద (పాస్టర్) వినోద్‌పాల్ సింగ్, ఆయన భార్య జ్యోతి, సహాయకులు అనంతరామ్, శుభకరన్, రమిత్‌లను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. వినోద్‌పాల్ సింగ్‌ను విచారించగా.. పేదలను మతం మార్చేందుకు, క్రైస్తవ సభలు జరిపేందుకు అతని బ్యాంకు ఖాతాల్లో చెన్నై నుంచి భారీఎత్తున నగదు జమ అయినట్లు తేలింది.

మోదీ ఏం మాట్లాడాలో మీరే చెప్పేయొచ్చు, ఎలాగంటే?

న్యూఢిల్లీ-నవభూమి:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి చేసే ప్రసంగం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రజల నుంచి సూచనలు, సలహాలు ఆహ్వానించారు. 2014 నుంచి పౌరుల భాగస్వామ్యంతో పరిపాలన అనే సంప్రదాయాన్ని పాటిస్తున్న ప్రధాని మోదీ.. ఈ ఏడాది కూడా ప్రజలను తన ప్రసంగ రూపకల్పనలో భాగస్వాములను చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రకటన దేశవ్యాప్తంగా ప్రజలలో ఉత్సాహాన్ని నింపింది.

ఈ ఆహ్వానాన్ని ప్రధాన మంత్రి మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. "మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దగ్గర పడుతున



మద్యం మాన్పించే నేసల్ స్ప్రే

మద్యం మీదకు మనసును మళ్లించే ఆక్సిటోసిన్ హార్మోన్‌ను ప్రభావితం చేయడం ద్వారా ఆ అలవాటును మాన్పించే దిశగా పరిశోధకులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. వివరాల్లోకి వెళ్తే... లవ్ హార్మోన్‌గా పేర్కొనే ఆక్సిటోసిన్ సహాయంతో వ్యసనానికి ప్రతికూలంగా స్పందించేలా మెదడులో మార్పు తీసుకొచ్చే ప్రయత్నాలకు పరిశోధకులు పూనుకున్నారు. నేసల్ స్ప్రే ద్వారా ఆక్సిటోసిన్‌ను విడుదల చేసినప్పుడు, మద్యానికి అలవాటు పడిన ఎలుకల మెదళ్లలోని రివార్డ్ సెంటర్స్ స్పందన తీవ్రత తగ్గినట్టు పరిశోధనలో తేలింది. అలాగే అత్యధిక క్యాలరీలు కలిగి ఉన్న ఆహారాన్ని తినడం ద్వారా కొందర్లో ఈ రివార్డు సెంటర్లు విపరీతంగా స్పందిస్తూ, సదరు వ్యక్తులను ఆహార వ్యసనపరులుగా మారుస్తూ ఉంటాయి. ఆక్సిటోసిన్ నేసల్ స్ప్రేను ఉపయోగించినప్పుడు, ఈ హార్మోన్ ఆకలితో సంబంధమున్న మెదడులోని ప్రదేశాన్ని ప్రేరేపించి, కడుపు నిండిపోయిన భావనకు లోను చేస్తుందనీ, ఫలితంగా అదనపు క్యాలరీల సమస్య కూడా తప్పుతుందని కూడా పరిశోధకులు అంటున్నారు. ఈ ప్రభావాలతో పాటు, శరీరం కొవ్వును ఖర్చు చేసుకునే వేగం, ఇన్సులిన్ సున్నితత్వం, గ్లూకోజ్ వినియోగం మొదలైన బరువుతో సంబంధమున్న అంశాలపరంగా కూడా ఆక్సిటోన్ ప్రభావాన్ని కనబరుస్తుందని పరిశోధకులు చెప్తున్నారు. భద్రత, ప్రభావాలపరంగా ఈ నేసల్ స్ప్రే ప్రయోగాలు సఫలీకృతమైతే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది మద్యపాన వ్యసనపరులు ఈ దురలవాటు ఉంచి విముక్తి పొందగలుగుతారు.

దూకుడు తగ్గించాల్సిందే!

ఈకాలం పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతున్నది. పెంపకంలో లోపం, తల్లిదండ్రుల గారాబమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, వారిని అదుపులో పెట్టడానికి అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తే.. మరీ మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. అది వాళ్ల ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుంది. కాబట్టి.. పిల్లల్లో దూకుడు స్వభావాన్ని తగ్గించాలంటే, వారిని కాస్త నెమ్మదిగానే దగ్గరికి తీసుకోవాలి. అదెలాగంటే..

ప్రశాంతతే ప్రధానం: కొందరు పిల్లల్లో కోపం, విసుగు, అసహనం ఎక్కువగా ఉంటాయి. అలాంటివారితో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రశాంతంగానే వ్యవహరించాలి. వారు ఏదైనా తప్పుచేస్తే.. అందరిముందూ కోప్పడకుండా ప్రశాంతంగా వారిని దగ్గరికి తీసుకోవాలి. మీ భావోద్వేగాలు నియంత్రణలోనే ఉన్నాయని పిల్లలకు తెలిసేలా వ్యవహరించాలి. అప్పుడే పరిస్థితి తీవ్రతరం కాకుండా ఉంటుంది.

భావోద్వేగాలతో బంధం: పిల్లల్లో ప్రతికూల భావోద్వేగాలు ఉన్నప్పుడే.. వారిలో దూకుడు, నిరాశ, కోపం అనేవి పెరుగుతాయి. అలాంటి సమయంలో కొందరు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. కాబట్టి.. మీ పిల్లలు తీవ్రమైన భావోద్వేగాలకు గురైనప్పుడు వారికి మద్దతుగా నిలవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోవాలి. వారి భావాలను నిర్భయంగా పంచుకోవడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి. ఏదైనా విషయంలో వారు కలత చెందినట్లు అనిపిస్తే.. వారు ప్రశాంతంగా మారడానికి తగిన సమయం ఇవ్వాలి. వారిని కాసేపు అలా ఒంటరిగా వదిలేయాలి.

స్నేహ హస్తం: పిల్లలతో కఠినంగా ఉండకుండా.. స్నేహితులుగా మెలగండి. వారితో సరదాగా సమయం గడపడం వల్ల పిల్లల మనసులో ఉండే సంకోచాలు దూరమైపోతాయి. స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ చేయమంటూ విసిగించకుండా.. స్కూల్‌లో సమయాన్ని ఎలా గడిపారో తెలుసుకోండి. దాంతో వాళ్లు మీకు మరింత దగ్గరవుతారు.దృష్టిని మళ్లించాల్సిందే: కొన్నిసార్లు పిల్లల దృష్టిని మళ్లించడం కూడా వారిని కూల్ చేస్తుంది. పిల్లలు దూకుడు స్వభావాన్ని మార్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. వారికి సపోర్ట్ చేయాలి. ఇవన్నీ కాకుండా, పరిస్థితి మరీ చేయి దాటిపోతున్నట్లు అనిపిస్తే.. చైల్డ్ సైకాలజిస్ట్ లేదా థెరపిస్ట్‌ని కలవడం మంచిది.

చియాతో చలికి చెక్!

చేసవిలో 'చియా విత్తనాలు' ఓ దివ్యౌషధం! ఎండల్లో ఎదురయ్యే అనేక సమస్యలకు 'చియా వాటర్' అమృతంతో సమానం! అయితే, చలికాలంలోనూ 'చియా సీడ్స్' తీసుకోవడం మంచిదేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. 'చియా వాటర్'తో శీతకాలపు సమస్యలకు చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు.

సాధారణంగా చల్లటి వాతావరణంలో నీళ్లు తక్కువగా తాగుతుంటారు. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురవడంతోపాటు జీర్ణక్రియ మందగిస్తుంది. ఈ రెండు సమస్యలకూ 'చియా సీడ్స్' చక్కని పరిష్కారం చూపుతాయి. ఒక గ్లాస్ నీటిలో రెండుమూడు టేబుల్ స్పూన్ల చియా విత్తనాలు వేసి.. రాత్రంతా నానబెట్టాలి. ఆ నీటిని ఉదయం పరగడుపునే తాగితే.. శరీరం రోజంతా హైడ్రేటెడ్‌గా ఉంటుంది. పీచు పదార్థం పుష్కలంగా లభించి.. జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మలబద్ధకం నుంచీ ఉపశమనం లభిస్తుంది.

చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా వేధిస్తుంటాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మం తేమను కోల్పోకుండా కాపాడుతాయి. చర్మ సమస్యలను దూరం చేయడంతోపాటు చర్మంపై మచ్చలను తగ్గించేందుకూ సాయపడుతాయి. ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు చర్మ సంరక్షణలోనూ ముందుంటాయనీ, చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తాయనీ జర్నల్ ఆఫ్ డెర్మటోలాజికల్ సైన్స్ పరిశోధన చెబుతున్నది.

చియా గింజల్లో యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించడంలో సాయపడతాయి. ఇందులోని యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి క్యాన్సర్ లక్షణాలు.. కణాల నష్టాన్ని నివారిస్తాయి.

ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అంటేనే.. సాల్మన్ చేపలు గుర్తొస్తాయి. కానీ, వాటిలో కంటే ఎక్కువగా చియా విత్తనాల్లోనే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, వాపును తగ్గించడంలో, మెదడు పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి. క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ముందుంటాయి.

యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన చియా విత్తనాలు.. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో కీలకంగా పనిచేస్తాయి.

రోజూ బ్లాక్ కాఫీ తాగడం వల్ల కలిగే అద్భుతమైన లాభాలివే..!

చల్లని వాతావరణంలో వేడి వేడిగా కాఫీ కలుపుకుని తాగితే వచ్చే మజాయే వేరు కదా. వేడి వేడి కాఫీ గొంతు నుంచి దిగుతుంటే కలిగే హాయి మాటల్లో చెప్పలేం. చాలా మంది కాఫీ రుచిని ఇలాగే ఆస్వాదిస్తారు. అయితే సాధారణ కాఫీ కంటే బ్లాక్ కాఫీ తాగితే ఇంకా ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. ఎందుకంటే బ్లాక్ కాఫీ తాగడం వల్ల మన శరీరం పలు విటమిన్లను శోషించుకుంటుంది. పలు అనారోగ్య సమస్యలు కూడా రాకుండా ఉంటాయి. మరి బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. బ్లాక్ కాఫీ తాగడం వల్ల లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. రోజుకు కనీసం 2 కప్పుల బ్లాక్ కాఫీ తాగితే లివర్ సిర్రోసిస్ వచ్చే అవకాశం 80 శాతం వరకు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. అలాగే లివర్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు 40 శాతం వరకు తగ్గుతాయి.

2. బ్లాక్ కాఫీని తాగితే డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మూడ్ మారుతుంది. మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది. నిత్యం తీవ్రమైన ఒత్తిడితో సతమతమయ్యేవారు బ్లాక్ కాఫీ తాగితే ప్రయోజనం పొందవచ్చు. అంతేకాదు, బ్లాక్ కాఫీ తాగడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసేందుకు కారణమయ్యే న్యూరోట్రాన్స్‌మీటర్లు బ్లాక్ కాఫీ తాగడం వల్ల విడుదలవుతాయి. అందువల్ల మనం చురుగ్గా ఉండగలుగుతాం.

3. బ్లాక్ కాఫీ తాగడం వల్ల మన శరీర మెటబాలిజం 11 శాతం వరకు పెరుగుతుంది. దీంతో క్యాలరీలు, కొవ్వు కరుగుతాయి. ఇది అధిక బరువును తగ్గించుకునేందుకు మేలు చేస్తుంది.

4. బ్లాక్ కాఫీ తాగడం వల్ల మన శరీరం మనం తినే ఆహారం నుంచి విటమిన్ బి2, బి3, బి5, మాంగనీస్, మెగ్నిషియం, పొటాషియం తదితర పోషకాలను బాగా గ్రహించగలుగుతుంది. దీంతో మనకు పోషణ అందుతుంది.

5. టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి బ్లాక్ కాఫీ వరమనే చెప్పవచ్చు. దీన్ని తాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అలాగే డయాబెటిస్ లేని వారు తాగితే ఆ వ్యాధి వచ్చే అవకాశం 7 శాతం వరకు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

6. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూడడంలో బ్లాక్ కాఫీ అమోఘంగా పనిచేస్తుంది. రోజూ బ్లాక్ కాఫీ తాగడం వల్ల లివర్, పెద్దపేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం 40 శాతం వరకు తగ్గుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 7. రోజూ బ్లాక్ కాఫీ తాగడం వల్ల వాకింగ్ చేసిన ప్రయోజనాన్ని పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

వేపాకులతో కలిగే అద్భుత లాభాలివే తెలుసా..!

వేప ఆకులకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. అనేక రకాల రోగాలను నయం చేసేందుకు వేప ఆకులను విరివిగా వాడుతారు. సుమారుగా 4,500 సంవత్సరాల కిందటే వేపాకులను వైద్య చికిత్సలో ఉపయోగించినట్లు ఆధారాలున్నాయి. వేపాకులు మన శరీరంలో అధికంగా ఉన్న వాతాన్ని తొలగిస్తాయి. రక్తాన్ని శుభ్రపరుస్తాయి. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపే శక్తి వేపాకులకు ఉంది. వేప ఆకుల వల్ల మనకు ఇంకా ఎలాంటి అద్భుతమైన లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు వేప ఆకులో పుష్కలంగా ఉన్నాయి. కొన్ని వేపాకులను టీ లో వేసి మరిగించి ఆ టీని తాగితే దాంతో శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వేపాకులో ఉన్న యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తాయి. విష జ్వరాలను తరిమి కొడతాయి. శరీరంలోకి ప్రవేశించే వైరస్‌లు, బ్యాక్టీరియాలు నశిస్తాయి.

కొన్ని వేపాకులను తీసుకుని బాగా కడిగి శుభ్రం చేసి వాటిని ఆరబెట్టాలి. అనంతరం వాటిని నీడలో ఎండబెట్టాలి. బాగా ఎండాక వాటిని పొడి చేయాలి. ఆ పొడిని నిత్యం ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దానికి అంతే మోతాదులో తేనె కలిపి తినాలి. ఇలా చేయడం వల్ల శరీరంలో ఉండే విష, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

వేప ఆకులను ఎండ బెట్టి పొడి చేసి ఆ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు తాగితే డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వేప ఆకులను నమిలినా, లేదా పొడి రూపంలో తీసుకున్నా జీర్ణవ్యవస్థ శుభ్రమవుతుంది. గ్యాస్, అజీర్ణం, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. జీర్ణాశయం, పేగుల్లో ఉండే సూక్ష్మజీవులు నశిస్తాయి. రోగాలు రాకుండా ఉంటాయి. అలాగే అల్సర్లు కూడా తగ్గుముఖం పడతాయి.వేప ఆకులు కొన్నింటిని తీసుకుని బాగా నూరి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని కీళ్ల నొప్పులు ఉన్న చోట రాస్తే తక్షణమే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. 6. వేప ఆకులను కొన్నింటిని తీసుకుని నీటిలో వేసి బాగా మరిగించాలి. ఆ నీటిని గోరు వెచ్చగా ఉన్నప్పుడు నోట్లో పోసుకుని బాగా పుక్కిలించాలి. ఇలా రోజూ చేయడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. నోట్లో ఉండే క్రిములు నశిస్తాయి.

దంతాలు దృఢంగా మారుతాయి. చిగుళ్ల సమస్యలుండవు.

7. వేపాకులను నీటిలో వేసి బాగా మరిగించాక వచ్చే నీటిని చల్లార్చి ఆ నీటితో కళ్లను కడుక్కుంటే కంటి దురదలు తగ్గుతాయి. కళ్ల కలక వచ్చిన వారు ఇలా చేస్తే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కళ్లలో మంట ఉన్నవారు కూడా ఈ చిట్కా ప్రయత్నించవచ్చు.

8. వేపాకులను నీటిలో వేసి బాగా మరిగించాక వచ్చే నీటిని స్నానం చేసే నీటిలో కలిపి అనంతరం ఆ నీటితో స్నానం చేస్తే చర్మం సంరక్షింపబడుతుంది. చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. 9. వేప ఆకులను నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని ముఖంపై రాయాలి.

చెవిలో చప్పుడు ఎందుకు?

గుండెచప్పుడును పోలిన శబ్దం చెవిలో కూడా వినిపిస్తూ ఉంటుంది. ఈ లయబద్ధమైన శబ్దం వెనకేదైనా ఆరోగ్య సమస్య దాగి ఉందా? తెలుసుకుందాం!

నిశ్శబ్దంగా కూర్చుని ఉన్నప్పుడు లేదా పడుకుని ఉన్నప్పుడు చెవిలో గండె చప్పుడుతో సమానమైన శబ్దం వినిపిస్తూ ఉంటుంది. దీన్ని 'పల్సటైల్ టిన్నిటస్' అంటారు. ఇలా నాడి కొట్టుకుంటున్నట్టు తోచే ఈ ంటి లయబద్ధమైన చప్పుడు కొందర్లో ఒక చెవిలో వినిపించవచ్చు, ఇంకొందర్లో రెండు చెవుల్లో వినిపించవచ్చు. మెడ, తలలోని రక్తనాళాల్లో రక్త ప్రవాహ ఫలితమే ఈ చప్పుడు. ఇలాంటి చప్పుడు వెనకున్న కారణాలు ఏవంటే...

వినికిడి లోపం: మధ్య చెవిలో ఇన్‌ఫెక్షన్ లేదా ఇన్‌ఫ్లమేషన్ లేదా ద్రవం పేరుకుపోవడం వల్ల వినికిడి లోపం తలెత్తవచ్చు. కొన్ని సందర్భాల్లో వినికిడికి తోడ్పడే చెవిలోని చిన్న ఎముకల్లో సమస్యలు తలెత్తడం వల్ల కూడా వినికిడి తగ్గవచ్చు. ఈ రకమైన వినికిడి లోపం అంతర్గతంగా తలలో శబ్దాలను కూడా తీవ్రతరం చేస్తుంది. అంటే ఊపిరి తీసుకోవడం, నమలడం, చెవిలోకి రక్తప్రసార శబ్దాల తీవ్రత పెరుగుతుంది.

కరోటిడ్ ధమని వ్యాధి: కరోటిడ్ ధమనుల్లో పేరుకుపోయే కొవ్వుల మూలంగా రక్తప్రవాహంలో హెచ్చుతగ్గులు చోటు చేసుకుని పల్సేటివ్ టిన్నిటస్ తలెత్తుతుంది.

అధిక రక్తపోటు: రక్తపోటు ఎక్కువగా ఉన్నప్పుడు, కరోటిడ్ ధమనిలో రక్త ఉధృతి ఫలితంగా కూడా చెవిలో చప్పుడు మొదలు కావచ్చు.

రక్తనాళ సమస్యలు: రక్తనాళంలో అవకారాలు (అన్యూరిజం), ధమనికీ, శిరకూ మధ్య అసాధారణ సంబంధం ఏర్పడి ఉండడం (ఆర్టీయిరోవీనస్ మాల్‌ఫార్మేషన్), ధమనులు మెలితిరిగి ఉండడం లేదా, కర్ణభేరి వెనక ఉండే రక్తనాళాల మీద కణుతులు పెరగడం వల్ల కూడా చెవిలో చప్పుళ్లు వినిపించవచ్చు.

ఫేస్‌బుక్‌లో మునిగి తేలుతున్నారా..?
డిప్రెషన్ గ్యారంటీ..!

ఫేస్‌బుక్.. నేటి తరుణంలో దీని గురించి తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదేమో. ఎందుకంటే స్మార్ట్‌ఫోన్లు వాడేవారు, వాడని వారు అందరికీ ఫేస్‌బుక్ గురించి తెలుస్తున్నది. ఈ క్రమంలోనే ఎప్పుడు ఎక్కడ ఏ సందర్భంలో ఏ సమయంలోనైనా ఫోన్‌లో ఫొటో తీయడం లేదంటే ఆసక్తికరంగా అనిపించిన విషయాలను షేర్ చేయడం.. ఆ తరువాత కామెంట్లు, లైక్‌ల కోసం ఆసక్తిగా ఎదురు చూడడం.. సర్వ సాధారణమే అయిపోయింది. అయితే ఇలా పరిమితికి మించి ఫేస్‌బుక్‌ను వాడితే డిప్రెషన్ బారిన పడతారని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.కోపెన్‌హాగన్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు కొందరు ఫేస్‌బుక్‌ను బాగా వాడే వేయి మందిపై పరిశోధన చేశారు. వారిలో ఆడ, మగ వారు ఉన్నారు. ఈ క్రమంలో సైంటిస్టులు సదరు వ్యక్తులు ఫేస్‌బుక్‌ను ఎంత సేపు వాడతారు, ఏం చేస్తారు, ఏం చూస్తారు తదితర వివరాలను వారి నుంచి సేకరించారు. అనంతరం వారికి ఉన్న అనారోగ్య సమస్యలను పరిశీలించారు. చివరకు తెలిసిందేమిటంటే.. ఫేస్‌బుక్‌లో పోస్టులను ఎక్కువగా పెడుతూ వాటికి కామెంట్లు, లైక్‌లను ఆశించే వారు డిప్రెషన్ బారిన పడే అవకాశం ఉందని తేల్చారు. అలాగే పిట్స్‌బర్గ్‌కు చెందిన పరిశో ధకులు కూడా దాదాపుగా ఇలాంటి అధ్యయ నమే ఒకటి చేశారు. వారు 19 నుంచి 32 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న 1787 మందిని పరిశీలించారు. వీరంతా సోషల్ మీడియా యాప్స్‌ను బాగా వాడేవారే. ఇలాంటి వారిలో 7 లేదా అంతకు మించి సోషల్ యాప్స్‌ను వాడేవారికి మానసిక సమస్యలకు చెందిన లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. కనుక సోషల్ యాప్స్‌ను వాడే వారు వీలైనంత వరకు వాటి నుంచి దూరంగా ఉండేందుకు యత్నించాలని లేదంటే మానసిక అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

సూచీలకు సుంకాల సెగ

ముంబై-నవభూమి: ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడింగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి.

సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ శనివారం 02 । ఆగస్టు । 2025

స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ముంబై-నవభూమి: భారత్‌లో 24 క్యారెట్ బంగారం ధర ప్రస్తుతం లక్ష మార్కుకుపైనే ఉంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో నేటి బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం దేశంలో (ఆగస్టు 1) 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,020గా ఉంది . ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.9,1690గా, 10 గ్రాముల 18 క్యారెట్ బంగారం ధర రూ.75,020గా ఉంది. ఇక కేజీ వెండి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.100 మేర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర నిన్నటితో పోలిస్తే రూ.1,420 మేర తగ్గి రూ.37,730కు చేరుకుంది.

వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ఇవీ

చెన్నై: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,640బీ
ముంబయి: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ
ఢిల్లీ: రూ.1,00,170బీ రూ.91,840బీ రూ.75,140బీ
కోల్‌కతా: రూ..1,00,020బీ రూ..91,690బీ రూ.75,020బీ
బెంగళూరు: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ
హైదరాబాద్: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ
కేరళ: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ
పుణె: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ
వడోదర: రూ.1,00,070 రూ.91,740 రూ.75,060
అహ్మదాబాద్: రూ.1,00,070 రూ.91,740 రూ.75,060

టాప్-10 జాబితాలో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

గ్రోహ-హురున్ ఇండియా రిపోర్టు వెల్లడి

ముంబై-నవభూమి: దేశంలోని అత్యంత విలువైన రియల్టీ కంపెనీల ఆస్తుల విలువ రూ.16 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాదిలో రూ.1.4 లక్షల కోట్ల వృద్ధి నమోదైంది.. గురువారం విడుదలైన 'గ్రోహ-హురున్ ఇండియా రియల్ ఎస్టేట్ 150' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది కాలంలో రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి రేటు 70 శాతం నుంచి 14 శాతానికి పడిపోయినా కంపెనీల ఆస్తుల విలువ మాత్రం ఎగబాకడం విశేషం.

దేశీయ రియల్టీ రంగంలో డీఎల్ఎఫ్ హవా కొనసాగుతోంది. రూ.2.07 లక్షల కోట్ల ఆస్తులతో డీఎల్ఎఫ్ అగ్రస్థానంలో నిలిచింది. గత ఏడాది కాలంలోనే ఈ కంపెనీ ఆస్తుల విలువ 2.6 శాతం పెరిగింది. లోధా డెవలపర్స్ (రూ.1.38 లక్షల కోట్లు), తాజ్ గ్రూపు కంపెనీ ఇండియన్ హోటల్స్ (రూ.1.08 లక్షల కోట్లు), ప్రెస్టీజ్ ఎస్టేట్స్ (రూ.71,500 కోట్లు) వరుసగా రెండు, మూడు, నాలుగో స్థానాల్లో నిలిచాయి. హైదరాబాద్‌కు చెందిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ రూ.37,400 కోట్ల ఆస్తులతో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఏడాది కాలంలో ఈ కంపెనీ ఆస్తుల విలువ 12.9 శాతం పెరిగింది.రియల్టీలో రిచ్.. రాజీవ్ సింగ్

స్థిరాస్తి రంగ సంపన్నుల్లో రూ.1.27 లక్షల కోట్ల ఆస్తులతో డీఎల్ఎఫ్ అధినేత రాజీవ్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నారు.

రూ.92,340 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో లోధా డెవలపర్స్ అధినేత ఎంపీ లోధా.

అదానీ రియల్టీ అధిపతి గౌతమ్ అదానీ రూ.52,320 కోట్ల స్థిరాస్తి సంపదతో మూడో స్థానంలో ఉన్నారు.

అపర్ణ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన ఎస్ సుబ్రమణ్యమ్ రెడ్డి, సీ వెంకటేశ్వర రెడ్డి వరుసగా 8, 9వ స్థానాల్లో ఉన్నారు.

నగరాలవారీగా.. రూ6,96,800 కోట్ల ఆస్తులు, 42 రియల్ ఎస్టేట్ కంపెనీలతో ముంబై అగ్ర స్థానంలో ఉంది.

23 కంపెనీలు రూ.1,97,400 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో బెంగళూరు.

16 కంపెనీలు, రూ.86,700 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో ఢిల్లీ.

13 కంపెనీలు, రూ.93,700 కోట్ల ఆస్తులతో నాలుగో స్థానంలో హైదరాబాద్.

టారిఫ్‌లతో వృద్ధికి గండి



ముంబై-నవభూమి: ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడింగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.

మారుతి లాభం రూ.3,792 కోట్లు

న్యూఢిల్లీ-నవభూమి: దేశంలో అతిపెద్ద కార్ల విక్రయ కంపెనీ మారుతి సుజుకీ ఇండియా ఈ జూన్‌తో ముగిసిన త్రైమాసికానికి రూ.3,792 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాదిలో ఇదే కాలానికి గడించిన రూ.3,760 కోట్ల లాభంతో పోలిస్తే అతి స్వల్పంగా పెరిగింది. దేశీయంగా కంపెనీ వాహన విక్రయాలు 4.5 శాతం తగ్గినప్పటికీ, ఎగుమతులు ఏకంగా 37.4 శాతం పెరగడం కంపెనీ లాభదాయకతకు తోడ్పడింది. కాగా, ఈ జూన్ క్వార్టర్‌లో మారుతి సుజుకీ మొత్తం ఆదాయం రూ.40,493 కోట్లకు చేరింది. మొత్తం వాహన విక్రయాలు 1.1 శాతం పెరుగుదలతో 5,27,861 యూనిట్లకు చేరాయి.

మర్చంట్ ఎకోసిస్టమ్ బలోపేతం కోసం ఫోన్‌పే 'ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం' ప్రారంభం

మర్చంట్లకు అనుకూలీకరించిన రెఫెరల్ కమీషన్లను అందించేలా రూపకల్పన

ఫోన్‌పే ఈరోజు, సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా భారతదేశ మర్చంట్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడానికి రూపొందించిన వ్యూహాత్మక ప్రయత్నం అయిన 'ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం పాయింట్ ఆఫ్ సేల్ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాఫ్ట్‌వేర్, వెండింగ్ మెషీన్‌లు, అలానే సెల్ఫ్-సర్వింగ్ కియోస్క్‌లను అందించే వారితో సహా సర్వీస్ ప్రొవైడర్లకు, వారి క్లయింట్లను ఫోన్‌పే ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్‌కు రెఫర్ చేయడానికి, అలానే కస్టమైజ్ చేసిన కమీషన్లను సంపాదించడానికి వీలు కల్పిస్తుంది. ఒక ప్రోగ్రామ్‌లో భాగస్వాములైన సర్వీస్ ప్రొవైడర్లు తమ వ్యాపారులకు (క్లయింట్‌లకు) సమగ్రమైన బిల్లింగ్ మరియు ఇంటిగ్రేటెడ్ పేమెంట్స్ సొల్యూషన్స్‌ను అందించగలరు. దీని ద్వారా వారు వ్యాపారుల వృద్ధిలో భాగస్వాములుగా, వారి వ్యాపార అవసరాలను అర్థం చేసుకునేవారిగా గుర్తింపు పొందుతారు. ఈ భాగస్వామ్యం వ్యాపారులకు పేమెంట్ మేనేజ్‌మెంట్‌ను సులభతరం చేసి, రోజువారీ స్టోర్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది. దీనివల్ల భాగస్వాముల మీద వ్యాపారులకు నమ్మకం పెరుగుతుంది.వ్యాపారులు ఫోన్‌పే యొక్క ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్‌తో, వారి బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌తో కలిపి, కేవలం కొన్ని గంటల్లోనే తమ సేవలను ప్రారంభించవచ్చు. దీనివల్ల వారి కస్టమర్లకు సులభమైన పేమెంట్ అనుభవం లభిస్తుంది. ఈ సొల్యూషన్స్‌లో ఇంటిగ్రేటెడ్ %POS% పరికరాలు, ప్రతి లావాదేవీకి ప్రత్యేక కోడ్‌ను రూపొందించే డైనమిక్ క్యూఆర్‌లు, %SMS% ద్వారా కలెక్షన్ల కోసం పేమెంట్ లింక్‌లు వంటివి ఉన్నాయి.ఈ ప్రోగ్రామ్‌లో చేరడానికి, సర్వీస్ ప్రొవైడర్లు ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం పేజీని సందర్శించవచ్చు లేదా offlinepartner-support@phonepe.com కు ఇమెయిల్ పంపవచ్చు. నమోదు చేసుకున్న తర్వాత, ఫోన్‌పే ప్రతినిధి ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలో సహాయం చేస్తారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరడం ద్వారా, వారికి కస్టమైజ్డ్ కమీషన్లు పొందే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో, వారు పెద్ద సంఖ్యలో ఉన్న వ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అందించడంలో సహాయపడతారు.

ఫోన్‌పే గురించి పరిచయం:భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలలో ఫోన్‌పే లిమిటెడ్ (గతంలో ఫోన్‌పే ప్రైవేట్ లిమిటెడ్) ఒకటి. ప్రధాన కార్యాలయం భారతదేశంలో ఉంది. దీని ప్రధాన ఉత్పత్తి, ఫోన్‌పే డిజిటల్ పేమెంట్స్ యాప్ ఆగస్టు 2016లో ప్రారంభమైంది. జూన్ 2025 నాటికి, ఫోన్‌పే కి 63 కోట్లకు పైగా (630 మిలియన్లు) నమోదిత వినియోగదారులు ఉన్నారు. అలాగే, 4 కోట్లకు పైగా (40ం మిలియన్లు) వ్యాపారులకు విస్తరించిన డిజిటల్ పేమెంట్స్ నెట్‌వర్క్ ఉంది. ఫోన్‌పే ప్రతిరోజూ 34 కోట్లకు

రూ. 10 వేల పొదుపుతో 10 కోట్లకుపైగా వచ్చాయ్..



ముంబై-నవభూమి: మీరు పెట్టుబడులు పెడుతున్నారా.. ఇందుకోసం ఏది ఎంచుకుంటున్నారు. పెట్టుబడుల కోసం మనకు చాలానే ఆప్షన్లు ఉంటాయి. వీటిల్లో రిస్క్ లేని వాటి విషయానికి వస్తే.. కేంద్ర ప్రభుత్వం ఆఫర్ చేసే పోస్టాఫీస్ పథకాలు, ఆర్బీఐ బాండ్లు, ఎల్ఐసీ స్కీమ్స్ ఇలా చాలానే ఉంటాయి. వీటిల్లో మీ పెట్టుబడులపై గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి. ఇక్కడ నిర్దిష్ట కాల పరిమితులపై మీ పెట్టుబడికి అనుగుణంగా రాబడి ఉంటుందని చెప్పొచ్చు. ఇదే సమయంలో రిస్క్ ఉన్న పెట్టుబడులు కూడా ఉంటాయి. ఇక్కడ రిస్క్ ఉన్నప్పటికీ.. దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడి ఆశించవచ్చని చెబుతుంటారు నిపుణులు. ఇప్పుడు మనం మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాలంలో అదిరిపోయే రిటర్న్స్ ఇచ్చిన 12 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ గురించి తెలుసుకుందాం. ఇవన్నీ 1990ల్లో లాంఛ్ అయిన మ్యూచువల్ ఫండ్స్ అని చెప్పొచ్చు. మొత్తంగా ఇక్కడ 288 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. ఇందులో సెక్టోరల్, థీమాటిక్ ఫండ్స్ ఉన్నాయి. వీటిల్లో 12 ఫండ్స్ మాత్రం లాంగ్ రన్‌లో కాసుల పంట పండించాయి. రూ. 10 వేల సిప్‌ను ఏకంగా రూ. 26 కోట్ల వరకు చేయడం విశేషం. అంటే సిప్ పెట్టుబడులతో కోట్లు వచ్చాయన్నమాట. వీటిల్లో ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ కూడా ఉన్నాయి.నిప్పన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ (గతంలో ఇదే నిప్పన్ ఇండియా గ్రోత్ ఫండ్) 1995 అక్టోబరులో లాంఛ్ అవగా.. ఇక్కడ రూ. 10 వేల చొప్పున అప్పటి నుంచి సిప్ చేసిన వారికి రూ. 26.20 కోట్లు వచ్చాయి. ఇక్కడ సగటున వార్షిక ప్రాతిపదికన 22.74 శాతం చొప్పున రిటర్న్స్ వచ్చాయి. తర్వాత ఫ్రాంక్లిన్ ఇండియా మిడ్ క్యాప్ ఫండ్ (1993) 20.38 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఇక్కడ రూ. 10 వేల సిప్ రూ. 23 కోట్లు అయింది.హెచ్‌డీఎఫ్‌సీ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ (1996) రూ. 10 వేల సిప్‌తో రూ. 21.68 కోట్లు అందించింది. హెచ్‌డీఎఫ్‌సీ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ (1995) చూస్తే సగటున 21 శాతం చొప్పున రిటర్న్స్ అందించగా రూ. 10 వేల సిప్ కాస్తా రూ. 21.57 కోట్లు అయింది. ఫ్రాంక్లిన్ ఇండియా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ (1994) కూడా రూ. 10 వేల సిప్ చేసిన వారికి రూ. 16 కోట్లు అందించింది.ఎస్బీఐ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ (1993) నెలకు రూ. 10 వేల చొప్పున సిప్ చేసిన వారికి రూ. 14.95 కోట్లు అందించింది. ఫ్రాంక్లిన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ (1993) రూ. 10 వేల సిప్‌ను రూ. 13 కోట్లు చేసింది. హెచ్‌డీఎఫ్‌సీ వాల్యూ ఫండ్ (1994) 10 వేల చొప్పున సిప్ చేసిన వారికి రూ. 11 కోట్లకుపైగా అందించింది. నిప్పన్ ఇండియా విజన్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ (1995) 10 వేల సిప్‌ను రూ. 11 కోట్లు చేసింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మల్టీక్యాప్ ఫండ్ (1994) 17.4 శాతం చొప్పున రిటర్న్స్ అందించగా రూ. 10 వేల సిప్‌ను రూ. 10.50 కోట్లు చేసింది. ఎస్బీఐ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ (1993) రూ. 10 వేల సిప్‌తో రూ. 10 కోట్లకుపైగా అందించింది. టాటా మిడ్ క్యాప్ ఫండ్ (1994) కూడా సరిగ్గా రూ. 10 కోట్లు ఇచ్చింది.

అంబానీకి ఈడీ సమన్లు.. లోయర్ సర్క్యూట్ కొట్టిన రిలయన్స్ షేర్లు..

ముంబై-నవభూమి:భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్‌లో భారీగా పతనం అవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంకా రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నందుకు అదనంగా పెనాల్టీ విధిస్తున్నట్లు కూడా తెలిపారు. మరోవైపు రష్యా, భారత ఆర్థిక వ్యవస్థలు పతనం దిశగా సాగుతున్నాయని.. ఇంకా భారత్ ప్రపంచంలోనే అధిక సుంకాలు విధిస్తుందని.. అందుకే ఆ దేశంతో తక్కువ వ్యాపారం చేస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ఇక ట్రంప్ సుంకాల నేపథ్యంలో.. భారత స్టాక్ మార్కెట్లు పతనం అవుతున్నాయి.

శుక్రవారం సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో (మధ్యాహ్నం ఒంటి గంటకు) బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 300 పాయింట్ల పతనంతో 80,860 స్థాయిలో కొనసాగుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ చూస్తే 120 పాయింట్లు పడిపోయి 24,640 వద్ద ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే చాలా వరకు స్టాక్స్ భారీగా పడిపోయాయి.ఇక ఈ క్రమంలోనే దిగ్గజ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ స్టాక్స్.. భారీగా పడిపోతున్నాయి. అనిల్ అంబానీపై లోన్ ఫ్రాడ్ కేసులో ఈడీ సమన్లు జారీ చేయడంతో స్టాక్స్ ఒక్కసారిగా లోయర్ సర్క్యూట్ కొట్టాయి.రిలయన్స్ పవర్ షేర్ ధర 5.01 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టి రూ. 50.09 వద్ద స్థిరపడింది. కిందటి సెషన్లో చూస్తే ఈ స్టాక్ ధర రూ. 52.73 వద్ద ముగిసింది. ఇవాళ భారీ నష్టంతోనే రూ. 50.43 వద్ద ప్రారంభమై ఇంకా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ. 20.72 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 76.49 కాగా.. కనిష్ట ధర రూ. 29.21 గా ఉంది.ఇటీవల అనిల్ అంబానీపై ఈడీ సోదాలు, అంతకుముందు ఎస్బీఐ ఆయనను ఫ్రాడ్‌గా వర్గీకరించిన క్రమంలో రిలయన్స్ గ్రూప్ స్టాక్స్ వరుస సెషన్లలో పతనం అవుతున్నాయని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే రిలయన్స్ పవర్ స్టాక్ గత 5 రోజుల్లో 9 శాతానికిపైగా పడిపోయింది. నెలలో 28 శాతం తగ్గింది.మరోవైపు రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర కూడా 5 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టింది. కిందటి సెషన్‌లో రూ. 328.10 వద్ద ముగియగా ఇవాళ నేరుగా 5 శాతం నష్టంతో రూ.311.70 వద్ద ఓపెన్ అయింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ చూస్తే రూ. 12.72 వేల కోట్లుగా ఉంది. ఇక ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 423.40 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 190.10 గా ఉంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 12.72 వేల కోట్లుగా ఉంది. ఈ షేర్ ధర కూడా గత 5 రోజుల్లో 9 శాతానికిపైగా పడిపోయింది. నెలలో 23 శాతం తగ్గింది.

ఇలా ఇన్వెస్ట్ చేయండి..

రెండేళ్లలోనే రూ. 10 లక్షలు పొందండి..

న్యూఢిల్లీ-నవభూమి:మీరు తక్కువ సమయం లోనే పెద్ద మొత్తంలో డబ్బు పొందాలని చూస్తున్నారా. అందుకోసం ఓ చక్కటి ప్లాన్ ఉందని ఆర్థిక నిపుణులు తెలిపారు. దీని ప్రకారం మీరు రెండేళ్లలోనే రూ.10 లక్షలు పొందవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. మీరు కొత్త కారు కొనుగోలు, పెళ్లి ఖర్చులు లేదా అత్యవసర నిధులు ఏర్పాటు చేసుకోవడం కోసం ఈ మొత్తాన్ని వినియోగించుకోవచ్చు.

దీని కోసం నెలకు..రెండు సంవత్సరాల్లో రూ. 10 లక్షలు రాబట్టడం కొంచెం కష్టం అనిపించవచ్చు. కానీ సరైన ప్లానింగ్, డిసిప్లిన్‌తో మీరు ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. దీని కోసం మీరు నెలకు రూ. 40,000 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది.

1. మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి
నెలసరి పెట్టుబడి: రూ. 20,000
సాదారణ రాబడులు: దాదాపు 12%
మొత్తం పెట్టుబడి: రూ. 4.8 లక్షలు (రెండేళ్లకు)
వచ్చే రాబడి : రూ. 61,300
మొత్తం విలువ: దాదాపు రూ. 5.41 లక్షలు

మ్యూచువల్ ఫండ్లలో రాబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇవి మార్కెట్‌కు సంబంధించినవి కావడంతో కొంత హెచ్చుతగ్గులు అయ్యే ఛాన్సుంది. అందుకే దీర్ఘకాలిక దృష్టితో ఇన్వెస్ట్ చేస్తే రిస్క్ తక్కువగా ఉంటుంది.

2. బంగారంపై పెట్టుబడి
నెలసరి పెట్టుబడి: రూ. 20,000
ఊహించదగిన రాబడి: సుమారుగా 10%
మొత్తం పెట్టుబడి: రూ. 4.8 లక్షలు (రెండేళ్లకు)
వచ్చే లాభం అంచనా: రూ. 50,903

మొత్తం విలువ: దాదాపుగా రూ. 5.31 లక్షలు బంగారం సురక్షితమైన పెట్టుబడి సాధనంగా గుర్తింపు పొందింది. దీని ధరలలో కొంత హెచ్చుతగ్గులు ఉండవచ్చు కానీ దీర్ఘకాలంలో లాభాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

డిసిప్లిన్‌తో పెట్టుబడి

ఒక్కోసారి ఖర్చులు పెరగవచ్చు. అయినా సరే, ప్రతినెలా డబ్బు సేవ్ చేయడంలో క్రమశిక్షణ పాటించాలి. దీనికోసం మీ బ్యాంక్ అకౌంట్ నుంచి ఆటో డెబిట్ సెటప్ చేసుకోవాలి.

మార్కెట్ మార్పులకు భయపడకండి

మార్కెట్ తాత్కాలికంగా పడిపోతే భయపడవద్దు. వెంటనే ఇన్వెస్ట్‌మెంట్లను తీసేయకండి. ఇది సాధారణమే. కానీ మీరు పెట్టుబడి చేసిన స్కీములు కచ్చితంగా మంచి ఫలితాలను

అద్భుతమైన ఏఐ ఫీచర్లతో శాంసంగ్ కొత్త ల్యాప్‌టాప్..

న్యూఢిల్లీ-నవభూమి:ప్రముఖ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీదారు శాంసంగ్ తాజాగా ఓ నూతన ఏఐ ల్యాప్ టాప్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ఎడ్జ్ పేరిట ఈ కొత్త ల్యాప్ టాప్‌ను తీసుకొచ్చింది. ఇందులో క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ ఎక్స్ ప్రాసెసర్‌ను వినియోగించారు. అలాగే ఇది 15.6 అంగుళాల ఫుల్ హెచ్‌డీ డిస్‌ప్లేతో వస్తోంది. ఇక, ఈ ల్యాప్ టాప్‌ను చాలా స్లిమ్‌గా, తక్కువ బరువు ఉండేలా డిజైన్ చేశారు.

ఈ ల్యాప్ టాప్ ధర రూ.64,990గా ఉంది. బ్యాంక్ కార్డ్ ఆఫర్లతో దీని ధర మరింత తగ్గుతుంది. శాంసంగ్ ఇండియా ఆన్‌లైన్ స్టోర్‌తోపాటు ఫ్లిప్‌కార్ట్, శాంసంగ్ షాప్ యాప్, శాంసంగ్ ఎక్స్‌పీరియెన్స్ స్టోర్స్, ఇతర రిటైల్ స్టోర్స్‌లో ఈ ల్యాప్‌టాప్‌ను విక్రయిస్తున్నారు.

గెలాక్సీ బుక్ 4 ఎడ్జ్ స్పెసిఫికేషన్లు ఇవే..

ఈ ల్యాప్‌టాప్‌లో 16జీబీ ర్యామ్ లభిస్తుంది. 512జీబీ స్టోరేజ్ ఉంటుంది. డాల్బీ అట్మోస్ ఆడియోకు సపోర్ట్ చేస్తుంది. డాల్బీ అట్మోస్‌తో డ్యూయల్ స్టీరియో స్పీకర్లు ఉంటాయి.

అరబిందో గూటికి అమెరికన్ కంపెనీ ఒప్పందం విలువ రూ 2185 కోట్లు

హైదరాబాద్-నవభూమి: నగరానికి చెందిన ప్రముఖ ఔషధ కంపెనీ అరబిందో ఫార్మా మరో భారీ కొనుగోలు జరిపింది. అమెరికాకు చెందిన లానెట్ సెల్లర్ హోల్డ్‌కో నుంచి లానెట్ కంపెనీ ఎల్ఎల్‌సీని 25 కోట్ల డాలర్లకు (సుమారు రూ.2,185 కోట్లు) చేజిక్కించుకుంది. అరబిందో ఫార్మా తన పూర్తి అనుబంధ విభాగమైన అరబిందో ఫార్మా యూఎసఏ ఇంక్ ద్వారా ఈ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలో తయారీ సామర్థ్యంతోపాటు వ్యాపారాన్ని మరింత విస్తరించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ కొనుగోలు జరిపినట్లు అరబిందో ఫార్మా వెల్లడించింది.అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ట్రెవోస్ కేంద్రంగా ప్రారంభమైన లానెట్.. అత్యంత నాణ్యమైన, కాంప్లెక్స్ జనరిక్ ఔషధాల ఉత్పత్తిదారు. ముఖ్యంగా ఏడీహెచ్‌డీ చికిత్సలో ఉపయోగించే జనరిక్ లిక్విడ్‌ను తయారు చేస్తోందీ సంస్థ. ఇండియానాలో ఏటా 360 కోట్ల ట్యాబ్లెట్లను తయారు చేయగలిగే భారీ ప్లాంట్‌ను సైతం కలిగి ఉంది. ఈ డీల్ ద్వారా లానెట్‌కు చెందిన అత్యంత లాభదాయక ఔషధాల పోర్ట్‌ఫోలియోతోపాటు కాంట్రాక్ట్ డెవల్‌పమెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీడీఎంఓ) వ్యాపారంలోకి అరబిందోకు ప్రవేశం లభించనుంది.

ట్రంప్‌నే లెక్కచేయకుండా ఫెడ్ కీలక ప్రకటన.. దిగొస్తున్న బంగారం ధరలు!

ముంబై-నవభూమి: ఇటీవల బంగారం ధరలు వరుసగా తగ్గి.. జులై 30న మళ్లీ భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. అయితే.. ఇప్పుడు ఒక్కసారిగా దేశీయంగా, అంతర్జాతీయంగా పసిడి రేట్లు పతనం అయ్యాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై కీలక ప్రకటన చేయడంతో పాటుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్ సహా మరికొన్ని దేశాలపై సుంకాలు విధించడం దీనికి కారణం. మరి రేట్లు ఇంకా దిగొస్తాయా.. నిపుణులు ఏమంటున్నారో చూద్దాం.

యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక ప్రకటన చేసింది. ఫెడ్ ఓపెన్ మార్కెట్ కమిటీ (%ఖీూవీజ%) సమావేశం కిందటి రోజు జరగ్గా భారత కాలమానం ప్రకారం జులై 31 తెల్లవారుజామున ప్రకటన వచ్చింది. యూఎస్ ఫెడ్ మరోసారి వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచుతున్నట్లు ప్రకటించింది. దీం

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ శనివారం 02 ఆగస్టు

ప్రముఖ నటి రాధికకు డెంగ్యూ జ్వరం.. 4 రోజులుగా ఆస్పత్రిలోనే..

ప్రముఖ నటి రాధికా శరత్ కుమార్ డెంగ్యూ జ్వరం తో బాధపడుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన రాధికను కుటుంబసభ్యులు ఈ నెల 28న తమిళనాడు రాజధాని చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన వైద్యులు డెంగ్యూ సోకినట్లు నిర్ధారించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం రాధికకు చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నాయి. ఈ నెల 5 వరకు ఆమెకు చికిత్స కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఆ తర్వాత ఆమెను డిశ్చార్జి చేస్తామని వైద్యులు తెలిపారు. కాగా అభిమానులు, సన్నిహితులు ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. రాధిక తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ సినిమాలు, సీరియల్స్‌లో నటించి మంచి గుర్తింపు పొందారు. నటిగానే కాకుండా విజయవంతమైన టీవీ సీరియల్ నిర్మాతగానూ పేరొందారు. రాధిక రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో చిరంజీవితో ఆమె దాదాపు 15కు పైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు.

సినీ చోట్టా

అందాల ప్రణీత స్టైలిష్ షో

కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. పెళ్లి తర్వాత వరుస సినిమాలతో ప్రణీత సుభాష్ ఈ అమ్మడు పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతూ ఉంది. గత ఏడాది ఈమె నటించిన తంకమణి, రమణ అవతారం సినిమాల్లో నటించింది. ఈ ఏడాదిలో రెండు మూడు సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పుడు రాబోతున్నాయి అనేది తెలియాల్సి ఉంది. ప్రణీత సుభాష్ హీరోయిన్‌గా కాకుండా ఈ మధ్య కాలంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ పలు సినిమాల్లో కనిపిస్తుంది. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్న హీరోయిన్స్‌లో ప్రణీత సుభాష్ ఒకరు. ఈమె తెలుగులో చివరగా ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో నటించింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్ అయినప్పటికీ సీనియర్ హీరోయిన్ కృష్ణ కుమారిగా మెప్పించింది. ప్రణీత అందాల ఫోటో షూట్ ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ షర్ట్ వేసుకున్న ప్రణీత పై బటన్ తొలగించి మరీ క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ స్టైలిష్ అందాల ఆరబోత ఫోటోలకి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో సీనియర్ హీరోయిన్స్ తెలుగులో 'హలో గురు ప్రేమకోసమే' సినిమాతో ఆకట్టుకుంది. టాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వస్తున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు తెలుస్తోంది. పెళ్లి అయిన సమయంలో ఆ తర్వాత ప్రెగ్నెంట్ సమయంలో ప్రణీత సినిమాలకు దూరంగా ఉంది. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలు చేయడం కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో సీనియర్ హీరోయిన్స్ వరుసగా సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. కనుక ప్రణీత సైతం ఇక ముందు మరిన్ని సినిమాలు, సిరీస్‌లు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

నా కూతురుకు మెంటల్ డిజార్డర్..
బాంబ్ పేల్చిన నటి తండ్రి?

సినీ నటి కల్పిత కొంతకాలంగా వరుస వివాదాల్లో చిక్కుకుంటుంది. ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఓ పబ్ లో నిర్వాహకులతో వివాదం పెట్టుకున్న కల్పిక, రీసెంట్ గా ఓ రిసార్ట్ లో హంగామా చేసింది. ఆమెపై పబ్ యాజమాన్యం కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సోమవారం మొయినాబాద్ లోని బ్రౌన్ టౌన్ రిసార్ట్ కు వెళ్లిన ఆమె, సాయంత్రం రిసెప్షనిస్ట్ లతో గొడవకు దిగింది. తనకు సిగరెట్లు కావాలని కోరగా, రిసార్ట్ సిబ్బంది నుంచి స్పందన లేకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదంతా వీడియో రికార్డ్ చేసి తానే స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఇది వైరల్ గా మారింది. దీనిపై నెటిజన్ల భిన్నంగా స్పందిస్తున్నారు. ఇలా కొద్దిరోజులుగా నటి కల్పిక తరచూ వార్తల్లో నిలుస్తోంది. అయితే ఆమె వ్యవహారంలో ఇప్పుడు కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. కల్పికకు మెంటల్ డిజార్డర్ తో బాధపడుతుందని ఆమె తండ్రి సంఘవార్ గణేష్ స్వయంగా పోలీసులకు తాజాగా ఫిర్యాదు చేశారు. అందువల్ల ఆమె న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ గొడవలు చేస్తుందని ఆయన తెలిపారు. గతంలో ఇదే సమస్యపై తన కుమార్తెను రిహాబిలిటేషన్ సెంటర్లో చేర్పించినట్లు సంఘవార్ గణేష్ చెప్పారు. అయితే ఆమె అక్కడ ట్రీట్ మెంట్ నుంచి తిరిగి వచ్చేసిందట. రెండేళ్లుగా ట్రీట్ మెంట్ లేకపోవడంతో డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్యకు సైతం ప్రయత్నించిందని తెలిపారు. అయితే ఆమె చేసే పనులతో తమకు ఎలాంటి సంబంధం లేదని కల్పిక తండ్రి పోలీసులతో చెప్పినట్లు సమాచారం. తన ఫిర్యాదుకు స్పందించి కల్పికను మళ్లీ రీహబిలిటేషన్ సెంటర్ కు తరలించేలా చూడాలని గణేష్ పిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు, ఈమె చేస్తున్న ఆ న్యూసెన్స్ పై సోషల్ మీడియాలో భిన్నంగా స్పందనలు వస్తున్నాయి. కల్పిక కావాలనే ఫేమ్ అయ్యేందుకు ఇలా చేస్తుందని కొందరు కామెంట్లు పెడితే, నిజంగానే తనకు మెంటల్ డిజార్డర్ సమస్య ఉందేమో అని అంటున్నారు. ఇక మరి కొందరైతే ఈ పోలీసులు కేసులు తప్పించుకునేందుకు ఇదో కొత్త కథ అని అభిప్రాయపడుతున్నారు. మరి ఏది నిజమో చూడాల్సి ఉంది.

రెహమానే ఎందుకు బుచ్చి..?

ఉప్పెనతో తొలి సినిమాతోనే సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు డైరెక్టర్ బుచ్చి బాబు. సుకుమార్ శిష్యుడిగా బుచ్చి బాబు వచ్చీ రాగానే ఒక మెమొరబుల్ హిట్ కొట్టాడు. ఉప్పెన కథ, టేకింగ్, ఎమోషన్, మ్యూజిక్ వీటన్నిటితో బుచ్చి బాబు టాలెంట్ ఏంటన్నది ఆడియన్స్ కి అర్థమైంది. ఉప్పెన హిట్ తర్వాత ఈసారి గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో సినిమా లాక్ చేసుకున్నాడు బుచ్చి బాబు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో పెద్ది అంటూ చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నారు. పెద్ది నుంచి వచ్చిన ఫస్ట్ షాట్ తోనే సినిమా హై ఇచ్చింది. మెగా ఫ్యాన్స్ కోరుకునే మెగా మాస్ ఎంటర్టైనర్ గా పెద్ది రాబోతుంది. ఐతే ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్షన్ విషయంలో రెహమాన్ ఎంపిక ఆడియన్స్ ని థ్రిల్ చేసింది. బుచ్చి బాబుకి తొలి హిట్ ఇచ్చింది దేవి శ్రీ ప్రసాద్. ఎలాగు సుకుమార్ శిష్యుడు కాబట్టి దేవితో మంచి ర్యాపో ఉంటుంది. రెండో సినిమాకు కూడా డీఎస్పీని తీసుకోవచ్చు కానీ అతన్ని కాదని అకడమీ విన్నర్ రెహమాన్ ని సెలెక్ట్ చేశాడు. తను తీసే విలేజ్ పాలిటిక్స్, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కి రెహమాన్ సంగీతం ఎలా ఊహించాడో కానీ బుచ్చి బాబు అడిగిన దాని కన్నా ఎక్కువ ఇస్తున్నాడని పెద్ది ఫస్ట్ షాట్ తోనే అర్థమైంది. శంకర్ డైరెక్షన్ లో చేసిన గేం ఛేంజర్ కి థమన్ మ్యూజిక్ ఇచ్చాడు. ఆ సినిమాకు ఇవ్వాల్సిన రెహమాన్ పెద్ది మ్యూజిక్ ఇస్తున్నాడు. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్.. పెద్ది మ్యూజిక్ ఒక పెద్ద ఛాలెంజ్ అనే చెప్పాలి. సినిమా అంతా రా అండ్ రస్టిక్ గా ఉండబోతుంది. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్ పడే ఛాన్స్ ఉండదు. బుచ్చి బాబు ఎంత వరకు అతని నుంచి రాబడతాడు అన్నది చూడాలి. పెద్ది సినిమాలో రాం చరణ్ తో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. రెహమాన్ మ్యూజిక్ పట్ల బుచ్చి బాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాడ. ఈ సినిమాను 2026 మార్చి 28న రిలీజ్ అనుకున్నారు. అదే తేదీన నాని ప్యారడైజ్ కూడా రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ దగ్గర పడితే ఏ సినిమానైనా ముందుకు వెనక్కి వెర్నాఊన్నది చూడాలి. పవర్ ప్యాక్డ్ మూవీగా పెద్దిని చేస్తున్నాడు బుచ్చి బాబు.

పుట్టినరోజుకి 'చిరు'కానుక అదేనా?

మెగాస్టార్ చిరంజీవి ఆరు పదుల వయసులో కూడా వరుసపెట్టి సినిమాలు చేస్తూ కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నారు. గత కొన్ని సినిమాలుగా సరైన విజయం అందుకోలేకపోతున్న చిరూ, ఇప్పుడు సినిమాల ఎంపిక విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి మరీ ఓకే చేస్తున్నారు. అందులో భాగంగానే ఎవరూ ఊహించని డైరెక్టర్లతో సినిమాలను అనౌన్స్ చేసి అందరికీ షాకిచ్చారు చిరంజీవి. షూటింగ్ పూర్తి చేసుకున్న విశ్వంభర ప్రస్తుతం చిరూ చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. అందులో ఒకటి వశిష్ఠ దర్శకత్వంలో వస్తోన్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర కాగా మరోటి అనీల్ రావిపూడి దర్శకత్వంలో వస్తోన్న మెగా157. ఈ రెండింటిలో ముందుగా విశ్వంభర రిలీజ్ కానుండగా, రీసెంట్ గానే ఈ సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ ను కూడా మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు. జెట్‌స్పీడ్ లో అనిల్ ఇక మెగా157 సినిమా విషయానికొస్తే అనిల్ రావిపూడి ఈ సినిమా షూటింగును పరుగులు పెట్టిస్తున్నారు. మామూలుగానే సినిమాలను వేగంగా పూర్తి చేసే అనిల్, ఈ సినిమాను మరింత వేగంతో తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. చూస్తుంటే మెగా157 ముందు అనుకున్న దాని కంటే ముందుగానే షూటింగ్ పూర్తి చేసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు అనిపిస్తోంది. మెగా157పై భారీ అంచనాలు ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా మెగా157పై అందరికీ మంచి అంచనాలున్నాయి. అనిల్ కామెడీకి, రైటింగ్‌కి.. చిరూ కామెడీ టైమింగ్ తోడైతే ఎలా ఉంటుందో చూడాలని మెగా ఫ్యాన్స్ తో పాటూ సదరు మూవీ లవర్స్ కూడా ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు వినిపిస్తోంది ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా మెగా157 టైటిల్ ను మేకర్స్ రివీల్ చేస్తారంటున్నారు. టైటిల్ తో పాటూ మూవీ రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేయాలని దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారట. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ముందు నుంచే చెప్తున్న విషయం తెలిసిందే.

తొలిరోజే రూ.39 కోట్లు..
బాక్సాఫీస్‌పై 'కింగ్‌డమ్' దండయాత్ర



స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. జెర్సీ వంటి ఎమోషనల్ డ్రామా తర్వాత గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ జానర్‌లో సినిమా చేయడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే విజయ్ దేవరకొండ కూడా ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమా చేశాడు. అయితే ఈ భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ.39 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యదేవ్, మలయాళం నటుడు వెంకీటేశ్ కీలక పాత్రల్లో నటించారు. గౌతమ్ డైరెక్షన్, స్క్రీన్ ప్లే, అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. విజయ్, సత్యదేవ్ యాక్టింగ్ సినిమాకు ప్లస్ అయ్యాయని కామెంట్లు పెడుతున్నారు. సినిమా విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో నెటిజన్స్ టాక్ మిక్స్‌డ్ గా ఉంది. విజయ్ నటన, విజువల్స్, అనిరుధ్ మ్యూజిక్‌కి ప్రశంసలు దక్కాయి. అయితే కథలో కొత్తదనం అంతగా లేదని, సెకండ్ హాఫ్‌లో కథ డల్ అయిందని పలువురు అభిప్రాయపడ్డారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'జెర్సీ'తో పొందిన పేరును ఈ సినిమాతో కొనసాగించలేకపోయాడన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అయినా 'కింగ్డమ్' ఫస్ట్ హాఫ్ ఆకట్టుకున్నదని కొందరు ట్వీట్ చేశారు. తొలి రోజున దేశవ్యాప్తంగా 'కింగ్‌డమ్' సుమారు రూ.15 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. విజయ్ దేవరకొండ గత చిత్రమైన 'ది ఫ్యామిలీ స్టార్' కలెక్షన్ (రూ.5.75 కోట్లు)తో పోలిస్తే ఇది మెరుగైన ఓపెనింగ్ అని చెప్పాలి.

సమంత వేలికి స్పెషల్ రింగ్.. ఏంటి మ్యాటర్?



స్టార్ హీరోయిన్ సమంత రుత్ ప్రభు ప్రస్తుతం సినిమాలేవీ లేకపోయినా, తరచూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలుస్తుంది. ఎప్పటికప్పుడు తన అప్డేట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ తో నిత్యం టచ్ లో ఉంటుంది. అయితే కొంతకాలంగా ఆమె దర్శకుడు రాజ్ నిడమోరు తో రిలేషన్ షిప్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఈ ఇద్దరూ అమెరికా వెకేషన్ కు వెళ్లడం, రీసెంట్ గా ఒకే కారులో కనిపించడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. తాజాగా ఆమె చేసిన పని ఇంకోటి ఈ రూమర్లకు ఆజ్యం పోసింది. ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటో ఒకటి మరోసారి రాజ్-సమంత రిలేషన్ షిప్ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ ఫొటోల్లో రాజ్ నిడమోరు లేరు. కేవలం సమంత మాత్రమే ఉంది. ఏదో కెఫేలో బ్రేక్ ఫాస్ట్ చేస్తున్నట్లు ఫొటోల్లో కనిపిస్తుంది. అయితే ఇందులో అభిమానుల దృష్టి బ్రేక్ ఫాస్ట్ పై కాకుండా ఆమె చేతి వేళ్లపే పడింది. అవును, సమంత లేటెస్ట్ గా పోస్ట్ చేసిన ఫొటోల్లో ఆమె చేతి వేలికి ఓ స్పెషల్ రింగ్ ఉంది. డైమండ్స్ పొదిగినట్లు కనిపిస్తున్న ఈ రింగ్ మధ్యలో ఓ స్టోన్ ఉంది. ఆ స్టోన్ ఓవల్ షేప్‌లో ఉంది. రెండు వైపులా డైమండ్స్ కూడా ఉన్నాయి. ఈ రింగ్ డిజైన్ చాలా యూనిక్ గా ఉంది. ఇది లైటింగ్ కు దగదగ మెరిస్తుంది. అయితే ఇదివరకు ఎప్పుడూ ఆమె చెతి వేలికి ఇలా ప్రత్యేకంగా రింగ్ ధరించలేదు. ఇది అనేక ఊహాగానాలకు దారి తీస్తుంది. కాగా, రాజ్- డీకే కలిసి తెరకెక్కించిన.. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటడెల్: హనీ బన్నీలో సమంత కీలక పాత్రలో నటించింది. ఆ ప్రాజెక్ట్‌లు తెరకెక్కుతున్న సమయంలో రాజ్ తో సామ్ కు స్నేహం ఏర్పడింది. ఇటీవల సమంత నిర్మించిన శుభం సినిమాకు కూడా రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నాడు. అలా వీరి స్నేహం బలంగా మారి, ప్రేమ వరకు వెళ్లిందని ప్రచారం సాగుతోంది. కానీ, ఈ ఇద్దరిపై వస్తున్న రూమర్స్ కు సామ్ కానీ, రాజ్ కానీ స్పందించలేదు.

భారత చివరి టెస్ట్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం.. మనకు లాభమా, నష్టమా..

లండన్-నవభూమి: ఆండర్సన్-టెండుల్కర్ ట్రోఫీ 2025లో ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్ కోసం వేదిక సిద్ధమైంది. జూలై 31న మధ్యాహ్నం 3.30 గంటల నుంచి లండన్‌లోని ది ఓవల్‌లో (%ాజుశ్రీ ంవర్%) ఇంగ్లండ్, భారత (%×అ౨ఱ్ఖ జం జుఅస్త్రశ్రీఖఅ౨%) జట్లు తలపడనున్నాయి. ఇప్పటివరకు ఈ రెండు జట్లు నాలుగు టెస్ట్ మ్యాచ్‌లలో పోటీపడ్డాయి. ఇంగ్లండ్ మొదటి, మూడో టెస్ట్‌లలో విజయం సాధించగా, భారత్ రెండవ టెస్ట్‌లో గెలిచింది, నాల్గవ టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ నేపథ్యంలో సిరీస్‌లో ఇంగ్లండ్ ఆధిపత్యంలో ఉండగా, చివరి టెస్ట్‌లో భారత్‌పై ఒత్తిడి ఉంది. ఈ మ్యాచ్‌లో ఇండియా ఓటమి ఇంగ్లాండ్‌కు సిరీస్ విజయాన్ని అందిస్తుంది. అందుకే భారత జట్టు పూర్తి శక్తితో ఆడి, 2-2 స్కోర్‌తో సిరీస్‌ను సమం చేయాలని లక్ష్యంతో ఉంది. మొదటి రోజు వర్షం ప్రభావంకానీ మ్యాచ్ మొదటి రోజు వాతావరణం అభిమానులకు నిరాశ కలిగించేలా ఉంది. లండన్‌లో వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఎక్కువగా ఉందని అక్యూ వెదర్ సూచిస్తోంది. ఉదయం సమయంలో వర్షం ఎక్కువగా కురిసే అవకాశం ఉండగా, మధ్యాహ్నం సమయంలో కొద్దిపాటి మేఘావృతం ఉంటుందని తెలుస్తోంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వర్షం కురిసే అవకాశం 50 శాతం ఉండగా, 85 శాతం మేఘావృతమై ఉంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

భారత్‌కు లాభమా, నష్టమా?..వర్షం ఆటంకం కలిగిస్తే, దాని ప్రభావం భారత జట్టుపై ఎలా ఉంటుంది. వర్షం వల్ల మ్యాచ్ డ్రాగా ముగిస్తే, ఇంగ్లాండ్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఇది భారత్‌కు నష్టం కలిగించే అంశమని చెప్పవచ్చు.

మెకింటోష్ హ్యాట్రిక్

సింగపూర్ -నవభూమి: కెనడా సంచలన స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ అక్వాటిక్ చాంపియన్‌షిప్సలో అదరగొడుతోంది. ఈ పోటీల్లో ఆమె మూడో స్వర్ణం కొల్లగొట్టింది. గురువారం జరిగిన మహిళల 200 మీ. బటర్‌ఫ్లైలో 18 ఏళ్ల మెకింటోష్ అగ్రస్థానంలో నిలిచింది. కాగా..ప్రపంచ చాంపియన్‌షిప్సలో మెకింటోష్ ఇప్పటికే 400 మీ. ఫ్రీస్టయిల్, 200 మీ. వ్యక్తిగత మెడ్లేలో స్వర్ణాలు నెగ్గింది. ఈక్రమంలో ఐదు స్వర్ణాల మైకేల్ పెల్ప్స్ రికార్డుకు ఆమె గురి పెట్టింది.

సంక్రీడా

ఆ టెస్టుల్లో కుల్దీప్‌ను ఆడించాల్సింది: గంగూలీ

లండన్-నవభూమి: ఓవల్ టెస్ట్‌లో పేస్ వికెట్ కావడంతో.. కుల్దీ ప్‌ను పక్కనపెట్టడంలో తప్పులేదని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. కానీ, లార్డ్స్, మాంచెస్టర్ టెస్ట్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్‌ను టీమిండియా మిస్ చేసుకొందని చెప్పాడు. 'బర్మింగ్‌హామ్, మాంచెస్టర్, లార్డ్స్ టెస్టుల్లో కుల్దీపను తీసుకుంటారనుకున్నా. నాణ్యమైన స్పిన్నర్ లేకుండా నాలుగో రోజు, ఐదో రోజు ఆలౌట్ చేయడం కష్టమ'ని అన్నాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**